PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 263 | విజయవాడ, శనివారం 26 ఏప్రిల్ 2025 | 10 +8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 26 April 2025 | Rs

మే 20న గ్రామీణ హర్తాళ్‌ను జయప్రదం చేయండి

- కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శ్రీనివాసరావు పిలుపు

రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయ రంగ పరిరక్షణ, గ్రామీణ పేదల హక్కులు, ఉపాధి హామీని కాపాడుకునేందుకు దేశ వ్యాప్తంగా జరిగే హర్తాల్‌ను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. విజయవాడలోని ఎంబివికెలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య అధ్యక్షతన రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన రాష్ట్ర సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్మిక వర్గం పోరాటాలతో సాధించుకున్న కార్మిక హక్కులను హరిస్తూ, దేశ ప్రజల త్యాగాలతో స్థాపించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా మే 20న కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. అదేరోజు దేశ వ్యాప్తంగా గ్రామీణ పేదలంతా వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం, గ్రామీణ పేదల హక్కులు కాపాడుకునేందుకు జరగనున్న హర్తాల్‌ను జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి బయట పడేస్తానని, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ మాటలు నీటి మూటలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ఈ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోతుందని రైతుల ఆదాయాలు పెరగకపోగా, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ అధికారంలోకి వచ్చాక నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈ విధానాలను నిరసిస్తూ జరగనున్న కార్మిక, కర్షక, శ్రమ జీవుల సంఘాల పిలుపు మేరకు హర్తాల్‌లో గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించాలని, ఏడాదికి 200 రోజుల పని దినాలు, కనీస వేతనం రోజుకు రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సూచించిన విధంగా కనీసం రోజుకు రూ.400 వేతనం చెల్లించాలని కోరారు. దేశం ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడాలంటే గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరగాలని, అందుకు ఉపాధి హామీ చట్టమే మేలైన మార్గమని తెలిపారు. రాష్ట్రంలో రూ.700 కోట్ల మేర వేతన బకాయిలు ఉన్నాయని తెలిపారు. మోడీ ప్రభుత్వ దుర్మార్గపు విధానాలను గ్రామీణ పేదల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, ఇందుకు సభలు, సదస్సులు, సమావేశాలు, ప్రచార జాతాలు నిర్వహించాలని సూచించారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ పరిరక్షణ కోసం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ధాన్యం, పొగాకు, మిర్చి వంటి ఏ పంటలకూ రాష్ట్రంలో గిట్టుబాటు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ పథకం ఇంత వరకూ అమల్లోకి రాకపోవడం దుర్మార్గమని తెలిపారు. తక్షణమే ప్రతి రైతు కుటుంబంతోపాటు, కౌలు రైతులందరికీ పెట్టుబడి సాయం రూ.20 వేలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హర్తాల్ జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, మూడు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం మొండి వైఖరి వీడాలి

- ఉక్కు విశ్రాంత ఉద్యోగులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరిస్తామన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఉక్కు విశ్రాంత ఉద్యోగులు ఎం.కృష్ణారావు, యువి.రావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1534వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, సిఐటియు నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తోన్న మొండి వైఖరిని విడనాడి, కార్మికుల ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను గుర్తించాలని కోరారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదం చేసిన విశాఖ స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థను నమ్ముకుని వందలాది పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. వాటిలో లక్షల మంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటుపరమైతే పెద్ద సంఖ్యలో జీవనాధారం కోల్పోతారన్నారు. ఇప్పటికైనా కేంద్రం తన తీరును మార్చుకుని ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడిపించాలని డిమాండ్ చేశారు. ప్రయివేటీకరణ ఆగేవరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు భూ కేటాయింపులపై విచారణ

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుపతిలో షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి భూ కేటాయింపులపై సమగ్ర విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. షిర్డీ ఎలక్ట్రికల్స్ భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని వచ్చిన వార్తలపై నివేదిక ఇవ్వాలని చెప్పారు. ఈ అంశంపై అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, భూ కేటాయింపుల ప్రక్రియపైనా వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. తిరుపతిలోని శేషాచలం అడవులకు ఆనుకుని ఉన్న ఉపాధ్యాయనగర్ గ్రాండ్‌వాల్ట్ రోడ్డులో అటవీ సరిహద్దు కంచె ధ్వంసం కావడంతో ఆహారం, నీటి కోసం వన్యప్రాణులు బయటకు వస్తూ ప్రాణాపాయానికి గురవుతున్నాయనే వార్తలపై సమీక్ష నిర్వహించారు. అటవీ, బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ పరిధిలో ఉన్న ఫెన్సింగ్‌కు తగిన మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దివ్యారామం క్షేత్రంలో జంగిల్ క్లియరెన్స్ సందర్భంగా చెట్ల నరికివేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై విచారణ చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని పిసిసిఎఫ్ పి చలపతిరావును ఆదేశించారు.

పిఎస్ఆర్ ఆంజనేయులుకు 3 రోజుల కస్టడీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులుకు విజయవాడ కోర్టు మూడు రోజులు పోలీస్ కస్టడీకి అనుమతినిచ్చింది. ఆది, సోమ, మంగళవారాల్లో ఉదయం 10 గంటల ఉంచి సాయంత్రం 5 గంటలలోపు న్యాయవాది సమక్షంలో విచారణ చేయాలని సిఐడిని ఆదేశించింది. వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం సిఐడి అధికారులు పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

తీవ్రవాదుల చొరబాటుకు కేంద్రం విధానాలే కారణం

- ఎపిసిసి అధ్యక్షులు షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో తీవ్రవాదుల చొరబాటుకు కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం విజయవాడలోని ఎ1 ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పెహల్గామ్ పర్యాటకులపై దాడికి పూర్తిగా భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. దాడి జరిగిన తరువాత కూడా ఆర్మీ సిబ్బంది రాలేదన్నారు. కేంద్రం ఇంటెలిజెన్స్, నిఘా వ్యవస్థను బిజెపి కోసం వాడుకొంటుందన్నారు. ఈ సంఘటన నుంచి దృష్టి మళ్లించేందుకు హిందూ, ముస్లిం విభజన తీసుకువస్తున్నారని తెలిపారు. చనిపోయిన వాళ్లలో ఒక ముస్లిం కూడా ఉన్నట్లు చెప్పారు. అలాగే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఈ నెల 9న అహ్మదాబాద్‌లో చేసిన తీర్మానాలపై చర్చ జరిగిందన్నారు. సిడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజు మాట్లాడుతూ.. న్యాయపద్ పేరుతో కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

భీతిల్లుతున్న దండకారణ్యం

- నాలుగు రోజులు గడిచినా ముగియని ఆపరేషన్
- దేశ మీడియా అంతా కర్రెగుట్టల వైపే చూపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అటు ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర, ఇటు తెలంగాణ సరిహద్దులో సుమారు 250 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉన్న కర్రెగుట్టల నుంచి మావోయిస్టులను ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో పోలీసులు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. నాలుగు రోజులుగా కూంబింగ్ చేస్తున్నారు. దాంతో దండకారణ్యం భీతరిల్లుతుంది. కర్రెగుట్టల నుంచి మావోయిస్టులను తరిమికొట్టేందుకు పోలీసులు చేస్తున్న సాహసంలో కొంతమంది జవాన్లు సొమ్మసిల్లి వైద్య సేవలు అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి వరకు భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్‌లలో ఇదే పెద్దది. ఈ ఆపరేషన్‌లో దాదాపు 5 వేల మంది సైనికులు పాల్గొంటున్నారు. హిడ్మా, దామోదర్, దేవా వారి బెటాలియన్లతో సహా అనేక మంది హైక్యాడర్ మావోయిస్టులు తలదాచుకున్నారన్న విశ్వసనీయ సమాచారంతో భద్రతాబలగాలు కర్రెగుట్టలను నాలుగు వైపులా చుట్టుముట్టడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది. దాంతో ఆ అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీయులు హడలెత్తిపోతున్నారు.

దాదాపు 300 మంది మావోయిస్టులు ఉన్నట్టు సమాచారంతో కర్రెగట్ట, నాడ్‌పల్లి, పూజారి కాంకేర్ కొండల్లో ఈ ఆపరేషన్ జరుగుతోంది. రెండు వైపుల నుంచి అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి. ఇంటెలిజెన్సీ సమాచారం ప్రకారం.. మావోయిస్టుల వద్ద తగినంత తిండి లేకపోవచ్చుని తెలుస్తున్నది. అవసరమైన తాగునీరు సమృద్ధిగా లేకపోవడం వల్ల మావోయిస్టులు చిక్కుల్లో పడతారని పలువురు విశ్లేషిస్తున్నారు. మూడు రాష్ట్రాల దళాలు పర్వతాన్ని అన్ని వైపుల నుంచి చుట్టుముట్టాయి. మావోయిస్టు పిఎల్‌జిఎ బెటాలియన్ 1, 2 ఇతర కంపెనీలు కర్రెగుట్టలపై చురుకుగా ఉన్నట్టు తెలుస్తుంది.

ఆపరేషన్ పరేషాన్

ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, మహారాష్ట్ర నుంచి సి-60 కమాండోలు, ఛత్తీస్‌గఢ్ నుంచి వేలాది మంది డిఆర్‌జి సిబ్బంది దాదాపు ఒక వారం పాటు లాజిస్టిక్స్ సామగ్రితో ఆపరేషన్‌లో ఉన్నారు. అయితే సామగ్రి అయిపోగానే భద్రతదళాలకు తిరిగి సామగ్రి సమకూరుతుంది.. కానీ మావోయిస్టులకు ఆ పరిస్థితి లేదు. మావోయిస్టు కమాండర్ హిడ్మా దేవా స్వస్థలమైన పూర్వర్తి దాటి భద్రతా దళాలు రాయ్‌గూడెం వరకు శిబిరాలను ఏర్పాటు చేశాయి. మరోవైపు, మావోయిస్టులు తెలంగాణలోని ములుగు జిల్లా వెంకటాపురం నుంచి కూడా తమ అవసరాలను తీర్చుకుంటున్నట్టు తెలిసింది. కానీ పోలీస్ దళం వారి సరఫరా గొలుసును విచ్ఛిన్నం చేసింది.

పోలీసుల ముందున్న సవాలు

కర్రెగుట్టల ప్రాంతంలో వివిధ రకాల కొండలున్నాయి. ఇక్కడి భౌగోళిక పరిస్థితుల గురించి మావోయిస్టులకు బాగా తెలుసు. మావోయిస్టుల స్థావరాన్ని చేరుకోవడంలో కర్రెగుట్టలు ఎక్కడంలో భద్రతా దళం పెను సవాళ్లను ఎదుర్కొంటుంది. కర్రెగట్టలపై మావోయిస్టులు స్థావరాలైన బంకర్లను కనిపెట్టేందుకు భద్రత దళానికి చెందిన 2-3 హెలికాప్టర్లు గుట్టల గగనతలంలో తిరుగుతున్నాయి. మావోయిస్టులు ఇక్కడ దాక్కోవడానికి పదుల సంఖ్యలో బంకర్లను నిర్మించారు. వారి వద్ద భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నాయి.

గ్రామస్తులు హడల్

నాలుగు రోజులుగా కాల్పుల శబ్దం వినిపిస్తోందని ఆ ప్రాంత ఆదివాసీ గ్రామస్తులు చెబుతున్నారు. భద్రతా దళాలు ఇంటి నుంచి బయటకు రావొద్దని, అటవీ ప్రాంతంలోకి వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారని తెలిపారు. హెలికాప్టర్ల ప్రదక్షిణలు, బాంబు పేలుళ్ల శబ్దాలతో దండకారణ్యం అంతా బీతిరిల్లిపోతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక అక్కడ నివసిస్తున్న గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్నారు.

ఐదుకి చేరిన మృతుల సంఖ్య

పోలీసుల కాల్పుల్లో గత రెండు రోజుల్లో ఐదుగురు మృతి చెందారు. పలువురు గాయపడినట్లు సమాచారం.

ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల జాబితాలో మరికొన్ని పేర్లు చేర్చాలి

- సిఎంకు ఎంబివికె ట్రస్టు ఛైర్మన్ మధు లేఖ

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల జాబితాలో ప్రముఖ వైతాళికులు కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామమ్మూర్తి, జాషువా పేర్లను చేర్చాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ట్రస్టు ఛైర్మన్ పెనుమల్లి మధు శుక్రవారం లేఖ రాశారు. ఇటీవల ప్రభుత్వం జిఒఆర్‌టి నెం 689 తేదీ : 10.04.2025న విడుదల చేసిన జాబితాలో కొంత మంది ప్రముఖుల జయంతులు, వర్ధంతులు లేవని మధు ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రముఖ వైతాళికుల పేర్లు విస్మరించడం శోచనీయమని పేర్కొన్నారు.

కాశ్మీర్ లోయ ప్రయాణాలకు బ్రేక్

- విమాన టికెట్లు రద్దు చేసుకున్న 1500 మంది పర్యాటకులు
- మే, జూన్‌లోనూ దాదాపు ఇదే పరిస్థితి ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి నేపథ్యంలో తమ పర్యటనను ప్రయాణికులు విరమించుకుంటున్నారు. ఈ నెల 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంతో భయాందోళనలు నెలకొన్నాయి. ఇప్పటికే అక్కడకు చేరుకున్న వారంతా ఆక్రందనలతో వెనక్కి వస్తుండడం, మే 5వ తేదీలోపు ఎయిర్‌ట్రావెల్, కాశ్మీర్‌లోయలో హోటల్స్, గదులు బుక్ చేసుకున్న వారంతా తమ తమ టికెట్లను రద్దు చేసుకుంటున్నారు. అదే సమయంలో డబ్బులు తిరిగి ఇచ్చేది లేదంటూ కాశ్మీర్‌లోయ హోటళ్ల యజమానులు తెగేసి చెబుతున్నారు. సమ్మర్ టూరిజం పేరుతో ఆంధ్రప్రదేశ్ తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, ఇతర నగరాలు, పట్టణ ప్రాంతాల నుంచి కాశ్మీర్ లోయకు ప్రయాణం అయ్యేవారు ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు విమానం టికెట్లు బుక్ చేసుకుంటారు. మే ఐదు నాటికి సుమారు 1500 మంది ప్రయాణికులు ఇలా వెళ్లే వారు ఉన్నారని ఎపి ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతినిధి విజయ్‌మోహన్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ప్రతి ఏటా ఏప్రిల్ నుంచి జూన్ వరకూ ఎనిమిది వేల మంది పర్యాటకులు కాశ్మీర్ లోయకు వెళ్తుంటారని, ఏప్రిల్‌లో ఈ ఏడాది 1500 మంది, మేలో ఐదు వేలు, జూన్‌లో 1500 మంది ఇలా సరాసరి ఎయిర్ టికెట్స్ బుక్ చేసుకున్నారని చెప్పారు. మే ఐదు నాటికి వెళ్లాల్సిన వారిలో 1500 మంది రద్దు చేసుకోగా.. మే, జూన్‌లో టికెట్లు బుక్ చేసుకున్న వారిలో 30 నుంచి 40 శాతం మంది రద్దు చేసుకునే అవకాశముంది.

డబ్బు వాపసు లేదంటున్న హోటల్ యజమానులు

కాశ్మీర్ లోయ అందచందాలను తిలకించేందుకు వెళ్లే పర్యాటకులు సాధారణంగా శ్రీనగర్, గుల్‌మార్గ్, పహల్గాం, సోహన్‌మార్గ్, బూటౌస్‌లలో హోటళ్లు తీసుకుని పర్యటనలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. పర్యటన రద్దయితే ఆ డబ్బులివ్వబోమంటూ అక్కడి యజమానులు తాజాగా పర్యాటకులకు చెబుతున్నారు. కావాలంటే మరో రెండు నెలల్లో వస్తే అందుకు తగ్గ ఓచర్లు ఇస్తామంటున్నారు.

ఎం.ఎస్ ధోని @ 400

చెన్నై సూపర్ కింగ్స్ ఎం.ఎస్ ధోని మరో మైలురాయి అందుకున్నాడు. 400 టీ20 మ్యాచులు ఆడిన నాల్గో భారత క్రికెటర్‌గా మహేంద్రుడు నిలిచాడు. రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (412), విరాట్ కోహ్లి (408)లు 400 క్లబ్‌లో ఉండగా.. శుక్రవారం చెపాక్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో ధోని సైతం ఈ క్లబ్‌లో చేరాడు. ఓవరాల్‌గా కీరన్ పొలార్డ్ (695), డ్వేన్ బ్రావో (582), షోయబ్ మాలిక్ (557) అత్యధిక టీ20 మ్యాచులు ఆడారు.

పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో ...స్లీపర్ సెల్స్‌పై నిఘా

- అర్బన్ ప్రాంతాలపై డేగకన్ను
- 27 కల్లా పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి పోవాలి : డిజిపి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పహల్గాంలో ఉగ్రదాడి, తదనంతర పర్యావసనాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర నిఘా వర్గాల సూచనలతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ అలెర్ట్ అయ్యింది. అనుమానితులు, నిషేధిత జాబితాలోని సంస్థల్లో గతంలో పనిచేసిన వ్యక్తులు, ఇతర దేశాల నుంచి గడువు పూర్తయినా ఇక్కడే ఉండిపోయిన వ్యక్తులతో పాటు పలువురిపై ఇంటెలిజెన్సీ వర్గాలు డేగ కన్ను వేశాయి. ముఖ్యంగా పట్టణాల్లో స్లీపర్‌సెల్స్ పై ఆరా తీసే పనిలో పోలీస్ శాఖ నిమగ్నమైంది. ముఖ్యంగా పోలీస్ శాఖ జనాబా రద్దీగా ఉండే ప్రాంతాలు, హోటళ్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఆలయాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు సమాచారం. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో పాకిస్థాన్‌కు చెందిన వారందరినీ ఈనెల 27లోగా వారి దేశానికి పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూడా పోలీస్ శాఖ, నిఘా వర్గాలు, స్పెషల్ బ్రాంచ్ వర్గాలు పాకిస్తానీయులను గుర్తించే గుర్తించే పనిలో పడినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. వీటితో పాటు విజయవాడ, గుంటూరు, కర్నూలు, విశాఖ పట్టణాలపై కూడా కేంద్ర ఇంటెలిజెన్సీతో పాటు రాష్ట్రానికి చెందిన నిఘా వర్గాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. విజయవాడ పట్టణంలో పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేశారు. కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ పోలీసింగ్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

రాత్రి గస్తీని కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీస్ బృందాలను, పోలీస్ వాహనాలను ఏర్పాటు చేశారు.

రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు, లాడ్జీలు, హోటళ్లు, పట్టణ శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గస్తీ ముమ్మరం చేయడంలో భాగంగా నెంబరు ప్లేట్ లేని వాహనాలు, మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.

27 కల్లా వెళ్లిపోవాలి : పాక్ పౌరులకు డిజిపి హెచ్చరిక

పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో 1946 ఫారినర్స్ చట్టం సెక్షన్3(1) ప్రకారం కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేసిందని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు.

ఇతర వీసాలపై వచ్చిన పాకిస్తాన్ పౌరులందరూ ఈనెల 27 నాటికల్లా దేశం విడిచి వెళ్లాలని, వైద్యసేవల నిమిత్తం మెడికల్ వీసాలపై వచ్చిన పాకిస్తానీయులు ఈనెల 29 కల్లా దేశం విడిచి వెళ్లాలని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ఆదేశించిందన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా కాలపరిమితి దాటినా అక్రమంగా ఉంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరించారు.

రైతుల సేవలో వ్యవసాయ విద్యాలయం

29, 30 తేదీల్లో వజ్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం

గుంటూరు జిల్లా లాంలో ఏర్పాటైన ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 60 వసంతాల వజ్రోత్సవ వేడుకలు ఈ నెల 29, 30 తేదీల్లో విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరగనున్నాయి. రాష్ట్ర విభజన తరువాత 2015లో గుంటూరుకు సమీపంలో ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు అయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో ఈ విశ్వవిద్యాలయం నెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని తొలుత 1964 జూన్ 12న హైదరాబాద్‌లో అప్పటి ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ప్రారంభించారు. విశ్వవిద్యాలయ పూర్తి స్థాయి ప్రాంగణం, భవనాలను 1966లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ప్రారంభించారు. విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించినప్పుడు మూడు అనుబంధ విద్యాలయాలు రాజేంద్రనగర్, బాపట్ల, తిరుపతిలో ఉండేవి. అప్పటి వరకు వ్యవసాయ శాఖ పరిధిలో ఉన్న 41 వ్యవసాయ పరిశోధన స్థానాలు, పశు సంవర్ధక శాఖలో ఉన్న నాలుగు పశుపరిశోధనాస్థానాలు 1966లో విశ్వవిద్యాలయం పరిధిలోకి వచ్చాయి. 1963లో అప్పటి యుజిసి ఛైర్మన్ డాక్టర్ డిఎస్ కొఠారి అధ్యక్షతన రెండవ జాతీయ విద్యా కమిషన్ నివేదిక ఆధారంగా ప్రతి రాష్ట్రానికి ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్న సిఫార్సుల మేరకు 1964లో ఉమ్మడి రాష్ట్రంలో రాజేంద్రనగర్‌లో తొలుత ప్రారంభించారు. 2004 నాటికి ఎనిమిది వ్యవసాయ విద్య కళాశాలలు, 13 అఫ్లిఎటేడ్ కళాశాలలు, 17 పాలిటెక్నిక్, 66 పరిశోధనా స్థానాలు, 7 ప్రాంతీయ పరిశోధన స్థానాలు, 22 ఏరువాక కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలతో వ్యవసాయ, పశుసంవర్ధక ఉద్యాన, ఆక్వా రంగంలో పరిశోధనలు చేసి వ్యవసాయ అనుబంధ రంగాలలో రైతులకు ఆధునిక విజ్ఞానాన్ని అందిస్తూ దిగుబడుల పెంపులో కీలక భూమిక పోషిస్తోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి 2002లో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయాన్ని విడిగా ఏర్పాటు చేశారు. 2005లో తాడేపల్లిగూడెం సమీపంలో వెంకట్రామన్న గూడెంలో డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వేరుగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఈ విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం హైదరాబాద్ నుండి గుంటూరు జిల్లా లాంకు 2015 మే నెలలో మార్చారు. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక రాష్ట్రస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయంగా రైతులకు, వ్యవసాయ విద్యార్థులకు సేవలు అందిస్తోంది. 2015 నవంబరు 16న అప్పటి కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి కె.రాధామోహన్ సింగ్ ఈ విశ్వవిద్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం ఈ విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్య కింద 7 వ్యవసాయ ప్రభుత్వ కళాశాలలు, 6 అఫిలియేటెడ్ కళాశాలలు, 2 ఫుడ్ సైన్స్ కళాశాలలు, 2 అగ్రి ఇంజనీరింగ్ కళాశాలలు, ఒక కమ్యూనిటీ సైన్స్ కాలేజీ, 19 గవర్నమెంట్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలు, 62 ప్రైవేట్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కాలేజీలు విస్తరించి ఉన్నాయి. వీటి నుండి 45 వేలకు మించి విద్యార్థులు వివిధ రంగాల్లో వారి ప్రతిభను కనబరుస్తున్నారు.

వంగడాలు-ఉత్పత్తులు

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఇప్పటి వరకు 503 వంగడాలు వివిధ పంటలలో విడుదల చేశారు. చిరుధాన్యాలు, ధాన్యాలు-217, అపరాల-84, నూనె గింజలు-56, వాణిజ్య పంటలు-89, బయో డీజిల్ పంటలు-1, పశుగ్రాస పంటలు-2, ఉద్యాన పంటలు-54 విడుదల చేశారు. వరిలో కీలకమైన రకాలు కాటన్ దొర సన్నాలు, సాంబ మసూరి, స్వర్ణ, విజేత, నెల్లూరు మసూరి రకాలు కీలకంగా ఉన్నాయి. వివిధ పంటల్లో అధిక దిగుబడి పొందడానికి ఆచరించాల్సిన యాజమాన్య పద్ధతులు, వరి నాటే విధానం, మిషన్‌తో వరినాటే పద్ధతి, వివిధ పంటలలో కలుపు నివారణ పద్ధతులు, లిక్విడ్ బయో ఫెర్టిలైజర్స్, డికంపోజర్స్, తక్కువ నీటితో పంట పండించడానికి వీలైన డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులు, ఫెర్టిగేషన్ పద్ధతులు, మారుతున్న వాతావరణం కనుగుణంగా సమస్యాత్మకంగా తయారవుతున్న పురుగులు పత్తిలో తెల్ల దోమ, కొబ్బరిలో ఇరియోఫిడ్ నల్లి, శనగపచ్చ పురుగు, సుడిదోమ, అపరాలలో పల్లాకు తెగులు, కందిలో వెర్రి తెగులు, వివిధ పంటల్లో ఎండు తెగుళ్లు, వివిధ పోషక లోపాలు నివారించే దిశగా బయో ఫోర్టిఫైడ్ వరి రాగి లాంటి పంటల్లో ఆధునిక రకాలు వాతావరణ మార్పులను తట్టుకొని దిగుబడినిచ్చే విధంగా ముంపును తట్టుకునే రకాలు, డ్రోన్లతో విత్తనాలు పురుగుమందులు తెగులు మందులు, పోషకాలు పిచికారి చేసే పద్ధతులు రూపొందించారు.

13 ఏరువాక కేంద్రాలు, 13 కృషి విజ్ఞాన కేంద్రాలు

వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన ఫలితాలను రైతులకు అందించడానికి వీలుగా ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక విస్తరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 13 ఏరువాక కేంద్రాలు, 13 కృషి విజ్ఞాన కేంద్రాలు, అగ్రికల్చరల్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్, ఎలక్ట్రానిక్ వింగ్, ఫార్మర్ కాల్ సెంటర్ పని చేస్తున్నాయి. వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలు, సామర్థ్య పెంపు కార్యక్రమాలలో భాగంగా అవగాహన, శిక్షణ, వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమాలను చేపట్టి పాఠశాల విద్యను మధ్యలో ఆపేసిన విద్యార్థులకు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు, ఇప్పటికే వ్యవసాయ అనుబంధ రంగాల వృత్తులను చేపట్టిన యువతకు, మహిళలకు, వ్యవసాయ అనుబంద రంగాల భాగస్వామ్యులకు శిక్షణ ఇస్తున్నారు.

గవర్నర్, సిఎం హాజరు?

వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలకు గవర్నర్ జస్టిస్ నజీర్ అహ్మద్, సిఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికలు ముద్రించారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. 29న ప్రారంభ సభ తరువాత గ్లోబల్ టెండ్స్ ఇన్ అగ్రికల్చర్ అండ్ ఎలైడ్ సెక్టార్ అనే అంశంపై వ్యవసాయ నిపుణులతో చర్చాగోష్ఠి నిర్వహిస్తారు. 30న వివిధ అంశాలపై చర్చా గోష్టులు నిర్వహిస్తారు.

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 263 | విజయవాడ, శనివారం 26 ఏప్రిల్ 2025 | 10 +8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 26 April 2025 | Rs

ఉగ్రదాడిని ఖండించాలి

- పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తుల ర్యాలీలు

8

6

చెపాక్‌లో 'సన్‌రైజ్'

- చెన్నైపై మెరుపు విజయం
- ప్లేఆఫ్ ఆశలు సజీవం

సదస్సులో అభివాదం చేస్తున్న నేతలు

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

మే 20న సమ్మెను జయప్రదం చేయండి • సదస్సులో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. దీనితో పాటు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ప్రైవేటీకరణ విధానాలు రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు చెల్లించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలన్న డిమాండ్లతో వచ్చే నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహించే కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికసంఘాల నేతలు పిలుపునిచ్చారు. విజయవాడలోని ఎంబివికెలో కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సుకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వం రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగ రావు మాట్లాడుతూ.. కరోనా సమయంలో పార్లమెంట్‌లో ఎటువంటి చర్చ లేకుండా కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను దొడ్డిదారిన తీసుకువచ్చింద న్నారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు అందించేందుకు కార్మిక చట్టాలను రద్దు చేసి ఆ స్థానంలో లేబర్ కోడ్‌లను తీసుకొచ్చేందుకు కేంద్రం ఈ కుట్ర చేసిందని చెప్పారు. ఈ కోడ్‌లను ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు సిద్ధం కావాలని మార్చి నెలాఖరులో అధికారులకు సర్క్యులర్ జారీ చేశారని తెలిపారు. లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే ఇప్పుడున్న అనేక హక్కులను కార్మికులు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ అమలు వల్ల కార్మికులు వెట్టిచాకిరి చేయాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. ఉద్యోగ భద్రత, ఇఎస్ఐ, కనీస వేతనాలు, పోరాడే హక్కులు కోల్పోతారని చెప్పారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కుంటుపడి కుటుంబాలు వీధినపడతాయన్నారు. వైఎస్ఆర్‌సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.గౌతంరెడ్డి మాట్లాడుతూ.. కార్మిక వ్యతిరేక చట్టాలు, విధానాలు గత ప్రభుత్వాల హయాంలో కూడా అమలు చేయాలని ప్రయత్నాలు జరిగితే కార్మికుల సంఘటిత పోరాటాలతో తిప్పికొట్టగలిగామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శ్రామికవర్గ ప్రయోజనాలకు వ్యతిరేకంగా లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చి, అమలుకు చర్యలు చేపట్టిందని చెప్పారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెకు వైసిపిట్రేడ్ యూనియన్ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు మే 20న దేశ వ్యాప్త కార్మిక సమ్మెకు సంబంధించిన డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సమ్మె జయప్రదం చేసేందుకు చేపట్టాల్సిన ముందస్తు కార్యక్రమాలను వివరించారు. వీటిని సదస్సుకు హాజరైన కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తొలుత పహల్గాం ఉగ్రదాడి మృతులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు. ఈ సదస్సులో ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారీ, కార్యదర్శి ఎం.రామకృష్ణ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి నాగేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు సుధీర్ బాబు, ఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర కార్యదర్శి జాస్తి కిషోర్ బాబు, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు, టియుసిసి రాష్ట్ర నాయకులు రాజు, వైఎస్ఆర్టీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసరావు, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎన్ శ్రీనివాస్, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణ మూర్తి, అధ్యక్షులు రావుల రవీంద్ర, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు టి.పి.ఆర్ దొర, రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు పి.లీల, బెఫి నాయకులు వై.శ్రీనివాసరావు, అజయ్ కుమార్, ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్ నాయకులు జి.కిషోర్ కుమార్, శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఎఐటియుసి నాయకులు సిహెచ్.రామారావు, బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు, వైఎస్ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షులు రవి, శ్రామిక మహిళ నాయకురాలు (ఎఐటియుసి) శాంతి, చిన్నమ్మ, రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు టి.సుబ్బారెడ్డి, ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కెవిస్సి బోస్, కో ఆపరేటివ్ బ్యాంక్స్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కెవి.ఎస్ రవికుమార్ తదితరులు ఈ సదస్సులో ప్రసంగించారు.

విచ్ఛిన్నకర చర్యలను అణచివేయాలి : సిపిఎం

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్ర దాడికి వ్యతిరేకంగా దేశమంతా ఏకతాటిపైకి వచ్చిన వేళ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలతో సహా వివిధ రాష్ట్రాల్లోని కాశ్మీరీ విద్యార్థులను, వ్యాపారులను వేధిస్తున్నట్లు, బెదిరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, డెహ్రాడూన్‌లో ఇలాంటి బెదిరింపులు, ఒక మత సంస్థ జారీ చేసిన అల్టిమేటమ్ కారణంగా అనేకమంది కాశ్మీరీ విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లిపోయారని సిపిఎం పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. కాశ్మీరీలను, మైనారిటీ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో విషపూరితమైన ప్రచారం సాగుతోంది. ఇలాంటి చర్యలు కేవలం తీవ్రవాదుల ఎజెండాకు దోహదపడతాయి. ఇలాంటి విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడే వారిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరింది. దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించే వారిని ఉపేక్షించరాదని కోరింది. కాశ్మీరీలందరూ ముక్తకంఠంతో ఉగ్ర దాడిని ఎలా ఖండించారో, ఆ తీవ్రవాద సంస్థకు వ్యతిరేకంగా ఎలా నిరసనలు తెలియజేశారో యావత్ దేశం చూసిందని పేర్కొంది.

డిఎస్‌సి నోటిఫికేషన్‌లో లోపాలు సరిచేయండి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ధర్నా

8

ఇళ్లు కూల్చడమే అభివృద్ధా?

- నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం కమ్యూనిస్టులు
- డిప్యూటీ స్పీకర్ అనుచిత వ్యాఖ్యలపై బలరాం ఆగ్రహం

9

ప్రధానిని కలిసిన సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, చంద్రశేఖర్ తదితరులు

రెండున రండి..!

రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధానిని ఆహ్వానించిన సిఎం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర రాజధాని నిర్మాణ పనుల పున:ప్రారంభానికి మే రెండవ తేదిన అమరావతికి రావాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. ప్రధానమంత్రి నరేందమోడీతో శుక్రవారం ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆహ్వానపత్రికను అందచేశారు. అనంతరం అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని.. పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రావడానికి అంగీకరించారు. అనంతరం మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు.. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి ప్రధానికి సిఎం వివరించారు. ఎస్‌సి వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టిపిసి, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బిపిసిఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి సిఎం చంద్రబాబు ధన్యవాదాలు చెప్పారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని మోడీని చంద్రబాబు కోరారు.

ఉగ్రవాదంపై పోరుకు మద్దతు

ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని సిఎం చంద్రబాబు తెలిపారు. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని ప్రధానికి వివరించారు. పహల్గాంలో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని పేర్కొన్నారు. ప్రధాని మోడీని కలిసిన వారిలో సిఎం చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

నేడు 'మత్స్యకార చేయూత'

- 1,29,178 మందికి వేట నిషేధ సాయం
- బుడగట్లపాలెంలో అందజేయనున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

మత్స్యకార చేయూత పథకంలో భాగంగా 2025 చేపల వేట నిషేధ సాయం లబ్ధిదారుల జాబితా సిద్ధమైంది. పరిహారం పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మంది మత్స్యకారులు అర్హులని ప్రభుత్వం తేల్చింది. వారికి రూ.20 వేల చొప్పున సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేయనుంది. మొత్తం రూ.258.84 కోట్లను మత్స్యకారులకు అందించనుంది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రభుత్వం ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు 61 రోజులపాటు చేపల వేటపై నిషేధించింది. వేట నిషేధ పరిహారం సర్వే, అర్హుల గుర్తింపు తదితర అంశాలపై మార్గదర్శకాలను వెలువరించింది. దీనికి అనుగుణంగా అధికారులు సర్వే పూర్తి చేసి జిల్లాల వారీగా జాబితాలను రూపొందించారు. మోటరైజ్డ్ బోటుకు ఆరుగురు మత్స్యకారుల చొప్పున, నాన్ మోటారైజ్డ్ బోటుకు ముగ్గురు మత్స్యకారుల చొప్పున అర్హులుగా గుర్తించారు. ఈ నెల 19 నుంచి 21న నమోదు ప్రక్రియ సాగింది. 21వ సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల్లో జాబితాలను ప్రదర్శించారు. 22, 23 తేదీల్లో అభ్యంతరాలను స్వీకరించారు. జిల్లా స్థాయిలో 23న జిల్లా కలెక్టర్లు జాబితాలకు ఆమోదం తెలిపారు. ఆ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 1.45 లక్షల మందిని ఎన్యుమరేషన్‌లో గుర్తించారు. వారిని సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ ద్వారా వడపోశారు. పల్లం భూమి మూడెకరాలుగాని, మెట్టు భూమి పది ఎకరాలకు మించిగాని, నాలుగు చక్రాల వాహనంగానీ ఉన్నా, కుటుంబ విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించి వాడినా అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగించారు. ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్న కుటుంబాలను అనర్హులుగా పక్కన పెట్టారు. కుటుంబంలో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే, అటువంటి కుటుంబాల వారికీ ఈ పథకం వర్తింపజేయలేదు. గతంలో ఈ పథకాన్ని మత్స్యకార భరోసాగా పేర్కొనేవారు. గత వైసిపి ప్రభుత్వం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చేది. 2024కు సంబంధించి ఏ ప్రభుత్వమూ వీరికి పరిహారం ఇవ్వలేదు. మత్స్యకారుల పిల్లలకూ మిగతా 7లో

అదానికి మారిక కొండ !

- 214 ఎకరాల గిరిజనప్రాంతం అప్పగింతకు సన్నాహాలు
- జలవిద్యుత్ ప్లాంట్ కోసం కేటాయింపు?

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌ను అదాని ప్రదేశ్‌గా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థకు మరో భూ కేటాయింపునకు రంగం సిద్ధం చేసింది. విజయ నగరం జిల్లా వేపాడ మండలంలో తాజా కేటాయింపు జరుగుతోంది. స్థానికులు 'మారిక కొండ'గా పిలిచే ఒక కొండను, దానికి ఆనుకుని ఉన్న గిరిజనుల అవాసామైన 'మారిక' గ్రామాన్ని అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టనుంది. కొండ, గ్రామం కలిపి 213.80 ఎకరాల విస్తీర్ణం ఉంటుందని అంచనా. ఈ మేరకు ఈ నెల 23న జిల్లా కలెక్టర్ ప్రొసిడింగ్ ఆర్డర్ జారీ చేశారు. జల విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం ఈ కేటాయింపు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా రైవాడ నీటిని ఈ విద్యుత్ ప్రాజెక్టు కోసం మళ్లించనున్నారు. ప్రభుత్వం గుర్తించిన మారికకొండ ప్రాంతం కరకవలస గ్రామ పంచాయతీ కేంద్రానికి సుమారు 12 కిలోమీటర్లు దూరంలో మిగతా 7లో

మారిక గ్రామానికి రహదారి నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యాన ఆందోళన చేస్తున్న గిరిజనులు (ఫైల్)

2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం, పునరావాసం

అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆధ్వర్యాన తలపెట్టిన పవర్ ప్లాంట్ కోసం మారిక ప్రాంతంలో భూమి సేకరించాల్సి ఉంది. నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం అక్కడి ప్రజలతో సంప్రదింపులు, సర్వే, సామాజిక అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ, బహిరంగ విచారణ అనంతరం ముందుకెళ్లాం.

దాట్ల కీర్తి,
విజయనగరం రెవెన్యూ అధికారి

ప్రత్యామ్నాయం చూసుకోవాలి

మారిక గిరిజన గ్రామం పరిధిలో తలపెట్టిన జల విద్యుత్ ప్లాట్‌కు ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూసుకోవాలి. విద్యుత్ ప్లాంట్ కోసం అమాయక గిరిజనులు బతికే ప్రాంతమే దొరికిందా? ఇన్నాళ్లు రహదారి సదుపాయం కూడా కల్పించలేదు. ఈ ప్రాంతాన్ని పవర్ ప్లాంట్ పేరిట అదానికి అప్పగిస్తే ఇక్కడి గిరిజనులు మైదాన ప్రాంతంలో జీవనం సాగించగలిగే పరిస్థితి లేదు. ప్రతిపాదన విరమించుకోకపోతే గిరిజనులను, మైదాన ప్రాంతవాసులను సమీకరించి పోరాడతాం.

-తమ్మినేని సూర్యనారాయణ,
సిపిఎం జిల్లా కార్యదర్శి

ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్ ఇకలేరు

బెంగళూరు : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్ డాక్టర్ కె. కస్తూరిరంగన్ శుక్రవారం ఉదయం 10.43 గంటలకు బెంగళూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 84 ఏళ్లు. తుది నివాళులు అర్పించడం కోసం ఆయన భౌతికకాయాన్ని రామన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఆర్ఆర్ఐ)లో 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ వుంచుతారని ఇస్రో ఒక ప్రకటనలో తెలిపింది. ఇస్రోకు ఐదో చైర్మన్‌గానూ, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష శాఖ కార్యదర్శిగానూ కస్తూరి రంగన్ పనిచేశారు. భారతదేశపు మొట్టమొదటి ప్రయోగాత్మక భూపరిశీలన ఉపగ్రహాలు భాస్కర - 1, 2లకు ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఐఆర్ఎస్-1ఎకు నాయకత్వం వహించారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులను అందుకున్నారు. రాజ్యసభ సభ్యుడిగానూ పనిచేశారు. కస్తూరిరంగన్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు.

యుజిసితో కేంద్రం రాజకీయం

- ఫెడరలిజం స్ఫూర్తికి తూట్లు
- స్వయంప్రతిపత్తికి విఘాతం
- ఉన్నత విద్య కాషాయీకరణే టార్గెట్
- ముసాయిదా నిబంధనలు-2025పై విద్యావేత్తలు, మేధావుల ఆందోళన

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు దేశంలోని విద్యా వ్యవస్థతో రాజకీయాలు చేస్తున్నది. ఉన్నత విద్యను నియంత్రించే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ద్వారా తన ఎజెండాను అమలు చేస్తున్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య అనే అంశంపై రాష్ట్రాల స్వయంప్రతిపత్తికి విఘాతం కలిగిస్తూ.. సమాఖ్య విధానాన్ని తొక్కి పెడుతున్నది. విద్య కాషాయీకరణే లక్ష్యంగా పావులు కదుపుతున్నది. రాజకీయ అనుబంధ వ్యక్తులు విశ్వవిద్యాలయాలను నియంత్రించేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో యుజిసి ముసాయిదా నిబంధనలు, 2025పై తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. కేంద్రంలోని మోడీ సర్కారు తీరుపై విద్యావేత్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాస్వేచ్ఛ విషయంలో విశ్వవిద్యాలయాలు, వాటి సంబంధిత విభాగాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. "సంస్కరణ అనే ముసుగుతో కేంద్రం మాత్రం అతిగా జోక్యం చేసుకుంటున్నది. ఉన్నత విద్యా వ్యవస్థను క్రమపద్ధతిలో కూల్చివేస్తున్నది. స్వయంప్రతిపత్తి ప్రశ్నార్థకం కావటంతో విశ్వవిద్యాలయాలు తిరోగమన బాట పడుతున్నాయి. ఉన్నత విద్యపై కేంద్రీకృత నియంత్రణ కోసం మోడీ సర్కారు ప్రయత్నిస్తున్నది. సమాఖ్య నిర్మాణాన్ని గౌరవించటానికి ఏ మాత్రమూ ఇష్టపడటం లేదు. సంస్కరణల పేరుతో సమాఖ్యవాదాన్ని పలుచన చేస్తున్నది" అని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏమిటి ఈ యుజిసి ?

యుజిసి అనేది చట్టం ప్రకారం భారత ప్రభుత్వంలోని ఉన్నత విద్యా శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చేయబడిన ఒక సంస్థ. ఇది ఉన్నత విద్య ప్రమాణాలు, సమన్వయం, నిర్ణయం, నిర్వహణకు బాధ్యత వహిస్తుంది. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు నిధుల పంపిణి చేస్తుంది. అయితే, యుజిసి అనేది కేంద్రం ఆదేశాలను అమలు చేయటానికి ఒక సాధనంగా మారింది. యుజిసి నిబంధనలు 2025 ముసాయిదా లోని కొన్ని ప్రతిపాదిత మార్పులు. ముఖ్యంగా, వైస్-ఛాన్సలర్ల నియామకానికి సంబంధించిన యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాల అధికారాలను తీసివేసి.. వాటిని కేంద్ర ఆధిపత్యం కలిగిన చట్టబద్ధమైన సంస్థలకు అప్పగిస్తున్నాయి. 'సెర్చ్-కమ్-సెలక్షన్ కమిటీ' ద్వారా వైస్-ఛాన్సలర్లను ఎంపిక చేయాలని ప్రతిపాదించటం ద్వారా విశ్వవిద్యాలయాల ప్రాధాన్యతలను కేంద్రం తగ్గించాలని చూస్తున్నది. "విద్య అనేది ఉమ్మడి జాబితాలోని ఒక అంశం. కేంద్రం, రాష్ట్రాలు రెండూ ఒక అభిప్రాయాన్ని కలిగి ఉండాలి. ఈ చట్టబద్ధమైన సంస్థలను ఎవరు నామినేట్ చేస్తారు? అవి ఎలా ఏర్పడతాయి? నిష్పాక్షికత ఎలా నిర్ధారిస్తారు? అనేదానిపై స్పష్టమైన వివరణ లేదు. దీంతో అస్పష్టత పరిపాలనా సంస్కరణల ముసుగులో రాజకీయ నియామకాల గురించి తీవ్రమైన ఆందోళన తలెత్తుతున్నది" అని మేధావులు అంటున్నారు. బ్యాక్‌డోర్ ద్వారా విద్యావేత్తలు కానివారు వైస్-ఛాన్సలర్లు కావటానికి అనుమతించే ప్రతిపాదన కేంద్రం చేసే రాజకీయ చర్యకు ఒక ఉదాహరణ అని వారు అంటున్నారు. యుజిసి నిబంధనల ముసాయిదా.. భిన్నాభిప్రాయాన్ని అణచివేస్తుందనీ, విద్యా ఆలోచనలో వైవిధ్యాన్ని తగ్గిస్తుందని విద్యావేత్తలు, మేధావులు అంటున్నారు. సంస్థాగత స్వేచ్ఛ బలహీనపడే ప్రమాదమున్నదని రాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధ్యాయ సంఘాలు కూడా ఇప్పటికే భయాలను లేవనెత్తాయి. 2025 ముసాయిదా నిబంధనలు విద్యా వ్యవస్థను కలవరపెడతాయని మేధావులు వాదిస్తున్నారు.

మొత్తం ఐఫోన్లు భారత్‌లోనే తయారీ..?

వాషింగ్టన్ : ఆపిల్ కంపెనీ తన ఐఫోన్లను పూర్తిగా భారత్‌లోనే తయారు చేయాలని భావిస్తోందని తెలుస్తోంది. చైనాపై అమెరికా భారీ సుంకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో పన్నులను తగ్గించుకోవడానికి ప్రణాళికలు రూపొందిస్తోందని నివేదికలు వస్తోన్నాయి. ఈ క్రమంలోనే ఐఫోన్ల తయారీ మొత్తాన్ని భారత్‌కు తరలించే యోచన చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటివరకు అమెరికా వెలుపల తయారు చేస్తున్న ఐఫోన్లలో చైనా వాటా 80 శాతంగా ఉండగా.. భారత్ వాటా 14 శాతంగా ఉంది.

'ఆ' పిటిషన్లను తోసిపుచ్చండి

- వక్ఫ్ సవరణ చట్టాన్ని సుప్రీంలో సమర్థించుకున్న కేంద్రం

న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం, 2025 చెల్లుబాటును సవాలు చేస్తున్న పిటిషన్లను తోసిపుచ్చాలని కేంద్రప్రభుత్వం శుక్రవారం సుప్రీం కోర్టును కోరింది. రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతుందని భావిస్తున్నందున ఈ చట్టంపై స్టే విధించలేరని పేర్కొంది. 1,332 పేజీల ప్రాథమిక కౌంటర్ అఫిడవిట్‌ను అందచేసిన ప్రభుత్వం వివాదాస్పదమైన ఈ చట్టాన్ని పూర్తిగా సమర్థించుకుంది. 2013 తర్వాత, దిగ్భ్రాంతి కలిగించే రీతిలో ఏకంగా 20లక్షల హెక్టార్ల (కచ్చితంగా 20,92,072.536 ఎకరాలు) కు పైగా భూములు వక్ఫ్ భూమిగా చేర్చబడ్డాయని పేర్కొంది. మొఘల్ శకానికన్నా ముందు, స్వాతంత్ర్యం ముందు నాటి కాలం, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్‌లో మొత్తంగా 18,29,163.896 ఎకరాల భూములు వక్ఫ్ భూములుగా మారాయని అఫిడవిట్ పేర్కొంది. గతంలోని నిబంధనలను దుర్వినియోగం చేసి ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించు కున్నారని పేర్కొంది. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ షెర్షా సి.షేక్ మొహియుద్దీన్ ఈ అఫిడవిట్ దాఖలు చేశారు. "చట్టబద్ధమైన నిబంధనలను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రాజ్యాంగ న్యాయస్థానాలు నిలిపివేయ బోవని, ఆ అంశాన్ని తుదికంటా నిర్ణయిస్తాయని చట్టంలో ఒక స్పష్టమైన వైఖరి వుంది. పార్లమెంట్ చేసిన చట్టాలకు రాజ్యాంగబద్ధత వుంటుందనే భావన వుంది." అని అఫిడవిట్ పేర్కొంది. మతపరమైన స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కులను లాక్కునేలా సవరణలు చేశారనే తప్పుడు ప్రాతిపదికలపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయని ఆ అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది. కావాలంటే శాసన సామర్థ్యం, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన వంటి అంశాల ప్రాతిపదికన రాజ్యాంగంలోని 32వ అధికరణ కింద న్యాయస్థానాలు ఒక చట్టాన్ని సమీక్షించవచ్చని తెలిపింది. ప్రధాన రాజకీయ పార్టీల సభ్యులతో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ ప్యానెల్‌తో కూలంకషంగా, విశ్లేషణాత్మకంగా, సమగ్రంగా అధ్యయనం జరిపిన తర్వాతనే ప్రభుత్వం ఈ సవరణలు చేసిందని ఆ అఫిడవిట్ పేర్కొంది. మతపరమైన స్వయంప్రతిపత్తిని ఉల్లంఘించకుండా, విశ్వసనీయులు, సమాజం పెట్టిన నమ్మకాన్ని పరిరక్షించుకునే పద్ధతిలో వక్ఫ్ వంటి మతపరమైన సంస్థలను నిర్వహించేందుకు హామీ కల్పిస్తూ పార్లమెంట్ తన పరిధిలో చర్యలు తీసుకుందని పేర్కొంది. మే 5వ తేదీ వరకు వక్ఫ్ ఆస్తులను డీ నోటిఫై చేయబోమని ఈ నెల 17న కేంద్రం, సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ మే 5వ తేదీకి విచారణను వాయిదా వేసింది.

సంపాదకీయం

ప్రమాద ఘంటికలు

మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలో అన్నదాతల ఆత్మహత్యలు గత ఏడాది తొలి మూడు నెలలతో పోల్చితే ఈ సంవత్సరం అదే కాలంలో 32 శాతం పెరిగాయన్న వార్త ప్రమాద ఘంటికల్ని మోగిస్తోంది. మరాఠ్వాడా ప్రాంతంలోని 8 జిల్లాల్లో ఈ ఏడాది జనవరి నుంచి మార్చి మధ్య 269 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అధికారిక నివేదిక ప్రకారం.. గతేడాది ఇదే కాలంలో 204 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో పోలిస్తే ఈ సారి రైతన్నల ఆత్మహత్యలు 32 శాతం పెరగడం ఆందోళనకరం. బీడ్ జిల్లాలో ఈ కేసులు అత్యధికంగా పెరిగాయి. 2024 మొదటి మూడు నెలల్లో 44 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా ఆ సంఖ్య 2025లో 71 కి పెరిగింది. అంటే 61.36 శాతం పెరిగిందన్నమాట! అన్నదాతల ఆత్మహత్యలకు పంటలు దెబ్బతినడం, పండిన చోట కూడా ధరలు గిట్టుబాటు కాక వెరసి ఆర్థిక ఇబ్బందులే కారణమని వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి. కాబట్టి డబుల్ ఇంజన్ సర్కారుగా గొప్పలు చెప్పుకొనే మహాయుతి పాలన అక్కడి రైతులను తీవ్ర కష్టాల్లోకి నెడుతున్నదని స్పష్టమవుతోంది. ఓట్ల కోసం 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానిని అమలు చేయకపోవడం మోసపూరితం. పంట రుణాల మాఫీకి వెంటనే చర్యలు చేపట్టాలన్న రైతాంగ ఆందోళనలు, వాటికి ప్రతిపక్షాల మద్దతు పెరుగడంతో మరాఠ్వాడా రగిలిపోతోంది.

మహారాష్ట్రలో నేడు నెలకొన్న దుస్థితి రేపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా తలెత్తే ప్రమాదం పొంచివుంది. గడచిన ఖరీఫ్‌లో రాష్ట్రంలోని 466 మండలాల్లో డ్రైస్పెల్ (బెట్ట) పరిస్థితులు నెలకొనగా ప్రభుత్వం కేవలం 54 మండలాలనే కరువు గా ప్రకటించింది. అనావృష్టి, కాల్వ చివరలకు సాగు నీరందక రాష్ట్రంలోని దాదాపు మూడింట రెండు వంతుల భూభాగంలో పంటలు పూర్తిగా నాశనం కావడమో దెబ్బతినడమో జరిగింది. పులి మీద పుట్రలా తుఫాను, వరద నష్టాలు. వీటన్నిటితో పంట నష్టం సంభవించగా ఆమాత్రం పండిన పంటలకు సైతం గిట్టుబాటు ధర లేని పరిస్థితి. 2023-24 సీజన్ తో పోల్చితే 2024-25 ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు, డబ్బు చెల్లింపు మెరుగు పడినా తాజా రబీలో ఆ పరిస్థితి కనిపించడంలేదు. వ్యాపార పంటల్లో ముఖ్యమైన మిర్చి కొనుగోళ్లు, ధర గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్‌లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకుంటాయని ఘనంగా చెప్పారేతప్ప ఇంకా ఏ రైతుకూ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. అసలు ఆ స్కీమ్‌కి సంబంధించిన నిర్దిష్ట మార్గదర్శకాలు కూడా ఇప్పటికీ విడుదల చేయకపోవడం పాలకుల చిత్తశుద్ధి లేమికి నిదర్శనం. మిగిలిన పంటల ధరలు కూడా రైతుకు సానుకూలంగా లేవు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే ప్రమాద తీవ్రత అర్థం అవుతుంది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో రైతులు, కౌలు రైతులు పంట నష్టాలు, అప్పుల భారాన్ని తట్టుకోలేక తనువు చాలిస్తున్న వార్తలు వస్తున్నాయి. విషాదకరమైన ఈ పరిణామం రానున్న రోజుల్లో మరింత పెరిగే ప్రమాదమూ ఉంది. కరువు ప్రకటించిన మండలాల్లో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు మధ్యాహ్న భోజనం పెడతామని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. అది కూడా ఒక న్యాయవాది వేసిన పిల్ మూలంగా వచ్చిన ప్రకటనేతప్ప తనంతటి తానుగా చేసింది కాదు. కరువు, వరద బాధిత రైతాంగానికి పంటల బీమా పరిహారం గానీ ఇన్‌పుట్ సబ్సిడీ కానీ చెల్లించలేదు. ఇక కేంద్రం నుండి రావలసిన వరద, తుఫాను సహాయం కూడా అంతంత మాత్రమే! అంతో ఇంతో సహాయకారిగా వున్న 'ఉపాధి' పనుల కల్పన కూడా మందగించింది. పైపెచ్చు అందులో వేతన భాగం తగ్గి, మెటీరియల్ భాగాన్ని పెంచడంవల్ల ఆపన్నులకు పనులు లభించడం లేదు. చేసిన పనులకూ దినసరి వేతనం గత ఏడాదితో పోల్చితే 52 రూపాయలు తగ్గడం దారుణమైన విషయం. వేతన బకాయిలు షరా మామూలే! రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని గ్రామీణ ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం తనకు తాను పూనుకోకపోతే ప్రజా సంఘాలు ఉద్యమాల ముల్లుగర్రతో పొడవాలి. లేకపోతే రాష్ట్రంలోని వెనుకబడిన కరువు పీడిత ప్రాంతాల్లో మరాఠ్వాడా లాంటి దుస్థితి నెలకొనే ప్రమాదముంది!

మంచి మాట

పార్టీ నుండి విడగొట్టుకుని ఏ వర్గమూ...ఏ వ్యక్తీ... ఎంత సామర్థ్యం వున్నవాడైనా ఏమీ సాధించలేడు.

- హోచిమిన్

వ్యాఖ్య

సుప్రీంకోర్టు జోలికి రాకండి!

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్, బిజెపి నాయకులు సుప్రీంకోర్టు మీద విషపూరిత దాడిని ప్రారంభించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలుపకుండా అడ్డుపడుతూ తమిళనాడు గవర్నర్ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన పోకడల గురించి సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ దాడులు మొదలయ్యాయి. ఆ తర్వాత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) నాయకత్వంలోని ధర్మాసనం వక్ఫ్ చట్టానికి సంబంధించి తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఉపరాష్ట్రపతి ధన్కర్...న్యాయమూర్తులు 'ఎలాంటి జవాబుదారీతనం లేని', 'సూపర్ పార్లమెంటు'గా తయారయ్యారని ఆరోపించారు. 'వారికి ఈ దేశపు చట్టాలు వర్తించవని' వాక్రుచ్చారు. అంతేగాక సంపూర్ణ న్యాయం జరిపించేందుకుగాను కోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న 142 అధికరణం 'ప్రజాస్వామిక శక్తులపై అణు క్షిపణి' లాగా తయారయ్యిందని కూడా సెలవిచ్చారు. బిజెపి ఎంపి నిశికాంత్ దుబే మరింత పైత్య ప్రకోపంతో సిజెఐ సంజీవ్ ఖన్నా లక్ష్యంగా దాడి చేశారు. ఆయనే "దేశంలో అన్ని అంతర్యుద్ధాలకు" కారకుడు అవుతున్నారని దాడి చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేసేటట్లయితే పార్లమెంటును మూసుకోవాలని కూడా ఆ ఎంపి మాట్లాడారు.

న్యాయ వ్యవస్థ, పార్లమెంటు తనకు లోబడి వుండాలని ధన్కర్, ఆయన బృందం కోరుకుంటోంది. ఇది రాజ్యాంగ నిర్దేశాలకు వ్యతిరేకమైన విషయం. చట్టసభలు రూపొందించిన శాసనాలను సమీక్షించేందుకు, అవి రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని సమీక్షించేందుకు సుప్రీంకోర్టుకు అధికారం ఉంది. రాజ్యాంగ సవరణలు కూడా దాని 'మౌలిక స్వభావం' పరిధిలో వున్నాయా అని సుప్రీంకోర్టు సమీక్షించవచ్చు.

> **గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన తీర్మానాలకు అంగీకార ముద్ర వేయకుండా తొక్కి పట్టడాన్ని, తర్వాత వాటిని రాష్ట్రపతికి పంపించడాన్ని విచారించిన కోర్టు ఈ తీర్పునిచ్చింది. గవర్నర్ అనుసరిస్తున్న ఈ తీరు చట్టరీత్యా తప్పని, చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఆయన ఇలా తొక్కి పట్టిన 10 బిల్లులను ఆమోదించినట్టే పరిగణించాలని 142 అధికరణం మేరకు ప్రకటించింది. ఈ విషయం న్యాయస్థానం సరైన రీతిలో జోక్యం చేసుకుని గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ చర్యను చక్కదిద్దింది. బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలున్న చోట్ల జోక్యం చేసుకుని ఆటంకాలు కల్పించేందుకు గవర్నర్లను పనిముట్లుగా వాడుతున్న బిజెపి కి ఇది కార్యనిర్వాహక వర్గం, పార్లమెంటు అధికారాల ధిక్కారంగా కనిపించింది. కేంద్రంలోని బిజెపి నేతృత్వ ప్రభుత్వం అనుసరించే ఈ నిరంకుశ ధోరణులనే ఇప్పుడు సుప్రీంకోర్టులో జయప్రదంగా సవాల్ చేయబడ్డాయి.**

PEOPLE'S DEMOCRACY

అసలు కారణం

బిజెపి, పక్షపాతంతో దానికి వంత పాడే ఉపరాష్ట్రపతి వంటి మద్దతుదారులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారంటే ఇటీవల సుప్రీంకోర్టు ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పు కారణం. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి శాసనసభ ఆమోదించిన తీర్మానాలకు అంగీకార ముద్ర వేయకుండా తొక్కి పట్టడాన్ని, తర్వాత వాటిని రాష్ట్రపతికి పంపించడాన్ని విచారించిన కోర్టు ఈ తీర్పునిచ్చింది. గవర్నర్ అనుసరిస్తున్న ఈ తీరు చట్టరీత్యా తప్పని, చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఆయన ఇలా తొక్కి పట్టిన 10 బిల్లులను ఆమోదించినట్టే పరిగణించాలని 142 అధికరణం మేరకు ప్రకటించింది. ఈ విషయం న్యాయస్థానం సరైన రీతిలో జోక్యం చేసుకుని గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ చర్యను చక్కదిద్దింది. బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలున్న చోట్ల జోక్యం చేసుకుని ఆటంకాలు కల్పించేందుకు గవర్నర్లను పనిముట్లుగా వాడుతున్న బిజెపి కి ఇది కార్యనిర్వాహక వర్గం, పార్లమెంటు అధికారాల ధిక్కారంగా కనిపించింది. కేంద్రంలోని బిజెపి నేతృత్వ ప్రభుత్వం అనుసరించే ఈ నిరంకుశ ధోరణులనే ఇప్పుడు సుప్రీంకోర్టులో జయప్రదంగా సవాల్ చేయబడ్డాయి.

వక్ఫ్ చట్టంలో తప్పులు

వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అధ్యక్షతన గల త్రిసభ్య ధర్మాసనం మొదట్లోనే ఆ చట్టంలోని కొన్ని అంశాలు, ఒక మత బృందానికి లేదా అల్ప సంఖ్యాకులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘించేవిగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. 'వినియోగంలో వక్ఫ్' అన్న భావనను పూర్తిగా లేకుండా చేసే తప్పు నిబంధనలను కోర్టు గమనంలోకి తీసుకుంది. ఈ చట్టం అమలుకు వచ్చేట్లయితే దీని ద్వారా ఒక్క పోటుతో వేలకు వేల వక్ఫ్ ఆస్తులు చెల్లకుండా పోతాయని పేర్కొంది. వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతరులను ఎలా నియమిస్తారని కోర్టు ప్రశ్నించింది. దేవాలయాల ట్రస్టులు బోర్డులలో ముస్లింలను నియమించవచ్చునా అని అడిగింది. వక్ఫ్ ఆస్తులపై వివాదాల పరిష్కారంలో కలెక్టర్ల పాత్రపై కూడా ప్రశ్నలు వేసింది.

సోనియా, రాహుల్‌లకు నోటీసుల జారీకి ఢిల్లీ కోర్టు నిరాకరణ

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్‌గాంధీలకు నోటీసులు జారీ చేసేందుకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నిరాకరించింది. మరికొన్ని పత్రాలు తీసుకుని రావాల్సి వుందని, కొన్ని లోపాలను తొలగించాల్సి వుందని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నె ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)ని కోరారు. నిందితుల వాదనలు వినకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేరని, అందువల్ల సోనియా, రాహుల్‌లకు నోటీసులు జారీ చేయాలని ఇడి తన పిటిషన్‌లో కోరింది. ఆ పిటిషన్‌పై శుక్రవారం విచారించిన న్యాయమూర్తి ఛార్జిషీట్లో కొన్ని పత్రాలు లేవని, ఆ పత్రాలను దాఖలు చేయాలని ఇడిని ఆదేశించారు. అప్పటివరకు నోటీసులు జారీ చేయలేమని చెప్పారు. తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేశారు.

థాయ్‌లాండ్‌లో కుప్పకూలిన పోలీస్ విమానం..

- ఐదుగురు మృతి

బ్యాంకాక్ : థాయ్‌లాండ్‌లోని ప్రముఖ బీచ్ నగరంలో పోలీసుల విమానం కూలి, ఐదుగురు మరణించారు. పారాచ్యూట్ శిక్షణనిచ్చేందుకు విమానం టెస్ట్ ఫ్లైట్ నిర్వహిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో కూలిపోయిందని రాయల్ థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ క్రైథాంగ్ శుక్రవారం వెల్లడించారు. హువాహిన్ విమానాశ్రయ సమీపంలో విమానం కూలిపోయినట్లు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నారని, ఘటనా స్థలంలో ఐదుగురు మరణించారని థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ ప్రకటించారు మరొకారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. విమానం బ్లాక్ బాక్స్ సమాచారం సహా మిగిలిన ఆధారాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు.

వికింగ్ డిహెచ్‌సి -6 ట్విన్ ఒటర్ విమానం సముద్రంలో కూలిపోయిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సముద్రం ఒడ్డు నుండి సుమారు 100 మీటర్ల దూరంలో విమానం కూలిపోగా, రెండు ముక్కలుగా విరిగిపోయింది.

అదానికి మారిక కొండ !

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. ఈ ప్రాంతానికి వెళ్లాలంటే మూడు కొండలు ఎక్కి దిగాల్సి ఉంటుంది.

వంద గిరిజన కుటుంబాలు...

మారిక గ్రామంలో సుమారు వంద గిరిజన కుటుంబాలు ఉన్నాయి. జొన్నలు, కొర్రలు వంటి పంటలు పండిస్తూ, పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. అదంతా అటవీ ప్రాంతం కావడంతో మైదాన ప్రాంతంతో పోలిస్తే వీరి జీవన శైలి భిన్నంగా ఉంటుంది. అక్కడ లభ్యమయ్యే పండ్లు, కాయలతోనే ఎక్కువగా కడుపు నింపుకుంటారు. మాంసాహారం కోసం అప్పుడప్పుడు వేటాడు తుంటారు. ప్రభుత్వ పథకాలు, నిత్యావసర సరుకులు, విద్య, వైద్య సదుపాయాల కల్పన మాటేలేదు. కొండపై నుంచి కిందికి రావాలంటే ముళ్ల పొదలను తప్పించుకుంటూ కాలినడక తప్ప ప్రత్యామ్నాయం ఉండేది కాదు. ఇటువంటి పరిస్థితుల్లో ఇక్కడి గిరిజనుల కోసం రహదారి సదుపాయం కల్పించాలని చాలా కాలంగా సిపిఎం పోరాడింది. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం గతేడాది రూ.12 కోట్లతో రహదారి నిర్మించింది. దీంతో, ఇప్పుడిప్పుడే అక్కడి గిరిజనులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు అడిగిందే తడవుగా కొండను, కొండశిగలో ఉన్న మారిక గ్రామాన్ని అదానికి కట్టబెట్టేందుకు చకచకా ఫైళ్ల కదులుతున్నాయి. ఈ ప్లాంట్‌కు రైవాడ ప్రాజెక్టు నీటిని మళ్లించనున్నట్టు కలెక్టర్ విడుదల చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇందుకోసం ఓపెన్ లూప్ పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టు నిర్మాణం చేయనున్నారు. రైవాడ నీటిని అదానీ ప్రాజెక్టుకు మళ్లిస్తే ఆయకట్టు భూములకు సాగునీరు, విశాఖ ప్రజలకు తాగునీరు ప్రశ్నార్థం కానుంది.

పాక్ జాతీయులను గడువులోగా పంపండి

- సిఎంలతో మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా
- వీసాలను రద్దు చేసిన ప్రభుత్వం
- సింధు నీరు ఒక్క చుక్క కూడా చేరనివ్వబోం

న్యూఢిల్లీ : గడువులోగా పాకిస్తానీయులందరూ దేశం విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశించారు. శుక్రవారం నాడు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన ఫోన్ చేసి మాట్లాడారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సార్క్ వీసా పొడిగింపు పథకం కింద గతంలో చాలామంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. తాజా పరిణామాల నేపథ్యంలో వారందరూ 48గంటల్లోగా దేశాన్ని విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలతో కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 27వ తేదీలోగా పాక్ జాతీయుల వీసాల రద్దయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాల వీసాలు, దౌత్య, అధికారిక వీసాలు మినహా పాక్ జాతీయులందరికీ జారీ అయిన వీసాలను ప్రభుత్వం రద్దు చేసింది. 27నుండి ఇవి అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకుంది. మెడికల్ వీసాలు 29వరకు మాత్రమే అమల్లో వుంటాయి.

పాక్‌కు ఒక్క చుక్క నీరు చేరకుండా చర్యలు

పాకిస్తాన్‌కు ఒక చుక్క నీరు కూడా వెళ్లకుండా వుండేలా చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్ తెలిపారు. సింధు నది నుండి ఒక్క చుక్కను కూడా పాక్‌ను చేరబోనివ్వబోమని ఆయన ఎక్స్‌లో శుక్రవారం పోస్టు పెట్టారు.

పహల్గాం దాడిని ఖండించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) శుక్రవారం తీవ్రంగా ఖండించింది. ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించి, శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేసింది. బాధితులు ఏ మతానికి చెందినవారో అడిగి మరీ హతమార్చడం తమను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొంది. సకాలంలో దీనిపై చర్యలు తీసుకోకపోతే ప్రజాస్వామ్య పరిధి కుంచించుకుపోవడానికి, బెదిరింపులకు, అణచివేత చర్యలకు దారి తీయవచ్చని హెచ్చరించింది. పైగా మతాల మధ్య సామరస్యత దెబ్బతింటుందని, స్వేచ్ఛా, సమానత్వపు హక్కులు, జీవనోపాధి సహా వివిధ మానవ హక్కులు తీవ్రంగా ఉల్లంఘించబడతాయని పేర్కొంది.

లష్కరే తీవ్రవాదుల ఇళ్ళ కూల్చివేత

పహల్గాం ఉగ్ర దాడిలో పాల్గొన్నారని అనుమానిస్తున్న లష్కరే తోయిబాకు చెందిన ఇరువురు తీవ్రవాదుల ఇళ్ళను కూల్చివేసినట్లు శ్రీనగర్‌లోని పలు మీడియా సంస్థలు తెలిపాయి. పుల్వామా జిల్లాలో త్రాల్ అసిఫ్ షేక్ ఇంటిని, అనంతనాగ్‌లోని బిజ్‌బెహరాలో ఆదిల్ థోకర్ ఇంటిని పేలుడు పదార్థాలు ఉపయోగించి పేల్చివేసినట్లు మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా ఈ కూల్చివేతలపై పోలీసులు ఎలాంటి ప్రకటన జారీ చేయలేదు.

న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని తప్పుబట్టిన అమెరికా

పహల్గాం దాడిపై న్యూయార్క్ టైమ్స్ ఇచ్చిన వార్తా కథనాన్ని విదేశాంగ వ్యవహారాలపై అమెరికా ప్రతినిధుల సభా కమిటీ తీవ్రంగా తప్పుబట్టింది. 'కాశ్మీర్‌లో తీవ్రవాదులు 24మంది పర్యాటకులను కాల్చివేశారు.' అన్న శీర్షికతో న్యూయార్క్ టైమ్స్ వార్తను ప్రచురించింది. ఈ తీరును తీవ్రంగా విమర్శిస్తూ సభా కమిటీ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. "హే...న్యూయార్క్ టైమ్స్...మీరు చేసిన తప్పును మేం సరిదిద్దాం. ఇది సాధారణమైన మిలిటెంట్ల దాడి కాదు. ఇదొక ఉగ్ర దాడి, ఉగ్రవాదానికి వచ్చేసరికి, అది భారత్ లేదా ఇజ్రాయిల్ ఏదైనా సరే న్యూయార్క్ టైమ్స్ వాస్తవికతను తొలగిస్తుంది." అని వ్యాఖ్యానించింది. ఆ పోస్టులో శీర్షికలోని మిలిటెంట్లు అనే పదాన్ని కొట్టివేసి టెర్రరిస్టు అనే పదాన్ని ఎరుపు అక్షరాలతో రాసింది.

భారత్ యత్నాలను ఖండిస్తూ పాక్ సెనెట్ తీర్మానం ఆమోదం

పహల్గాం దాడిని పాకిస్తాన్‌తో ముడిపెట్టడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలను తిరస్కరిస్తూ పాకిస్తాన్ సెనెట్ శుక్రవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత లష్కరే తోయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్) ఈ దాడికి పాల్పడింది. పాకిస్తాన్ డిప్యూటీ ప్రధాని ఇషాక్ దర్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా, ఏకగ్రీవంగా ఆమోదించబడింది. జల తీవ్రవాదం లేదా సైనిక కవ్వింపు చర్యలతో సహా ఎలాంటి దురాక్రమణ చర్యలనైనా ఎదుర్కొనడానికి, దేశ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతలను కాపాడుకోవడానికి పాకిస్తాన్ కట్టుబడి వుందని ఆ తీర్మానం పేర్కొంది.

పహల్గాం దాడి.. ముస్లింలపై వేటు

- ఆలయంలో పని నుంచి తొలగింపు
- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- హిందూత్వ గ్రూపు తీరును తప్పుబడుతున్న నెటిజన్లు

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశంలోని హిందూత్వ శక్తులు అమాయకులైన ముస్లింలను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఉగ్రచర్యను వారికి ఆపాదిస్తూ ద్వేషాన్ని పెంచుతున్నాయి. అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్న ప్రజల మధ్య విషబీజాలను నాటుతున్నాయి. దీనికి ప్రత్యక్ష ఉదాహరణే బీజేపీ పాలిత యూపీలోని ఒక ఘటన. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇద్దరు ముస్లిం కార్మికులను ఆలయంలో పని చేయకుండా హిందూత్వ గ్రూపు సభ్యులు తొలగించారు. బాధిత కార్మికులు ఈ విషయాన్ని వెల్లడించారు.

'అందుకే మీరు ఇక్కడ పని చేయొద్దు..'

హత్రాస్‌లోని శ్రీ బాల్కేశ్వర్ మహాదేవ్ ఆలయంలో తాను చేపడుతున్న నిర్మాణ పనులను ఆపాలంటూ ఒక వ్యక్తి ముస్లిం కార్మికులలో ఒకరికి చెప్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది."పహల్గాం ఉగ్రవాద దాడిలో హిందువులను గుర్తించి చంపారు. అందుకే మిమ్మల్ని మా ఆలయంలో పని చేయకుండా తొలగిస్తున్నాం" అని ఒక వ్యక్తి కార్మికుడితో చెప్తున్న మాటలు వీడియోలో రికార్డయ్యాయి.

మోడీ వైఫల్యాన్ని ప్రశ్నించండి.. నెటిజన్ల ఆగ్రహం

దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారటంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఉగ్రవాదానికి, మతానికి సంబంధం ఉండదని, ముస్లిం కార్మికులను ఆలయంలో పని చేయకుండా నిరోధించటం చాలా తప్పు అని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దేశంలో ఉగ్రవాద దాడి జరిగిన ప్రతి సందర్భంలోనూ అమాయకపు ముస్లింలను హిందూత్వ శక్తులు లక్ష్యంగా చేసుకుంటున్నాయనీ, ఈ విషయంలో ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఉగ్రవాదాన్ని నిరోధించటంలో విఫలమైన కేంద్రంలోని మోడీ సర్కారును ప్రశ్నించాల్సింది పోయి.. ఒక వర్గాన్ని టార్గెట్ చేయటం సమర్థనీయం కాదని అంటున్నారు. ఈ ఘటనపై యోగి సర్కారు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన గురించి తమకు తెలియదని స్థానిక పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గిరీశ్ చంద్ర గౌతమ్ తెలపటం గమనార్హం.

ఉద్యోగ మార్పు సందర్భంలో పిఎఫ్ ఖాతా బదిలీ సులభతరం

న్యూఢిల్లీ : ఉద్యోగ మార్పు సందర్భంలో పిఎఫ్ ఖాతా బదిలీని ఇపిఎఫ్‌ఓ సులభతరం చేసింది. ఈ విషయాన్ని శుక్రవారం ఒక అధికారిక ప్రకటనలో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఇక నుంచి ఎక్కువ కేసుల్లో యాజమాన్యం నుంచి ఆమోదం పొందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇప్పటి వరకూ పిఎఫ్ ఖాతాను బదిలీ చేసే ప్రక్రియలో రెండు ఇపిఎఫ్ కార్యాలయాలు పాల్గొంటున్నాయి. పిఎఫ్ మొత్తాన్ని బదిలీ చేసే ట్రాన్స్‌ఫర్ ఆఫీస్ (సోర్స్ ఆఫీస్), డెస్టినేషన్ ఆఫీస్ పాల్గొంటున్నాయి. నిబంధనలు సులభతరం చేయడంలో భాగంగా ఫారమ్ 13 సాఫ్ట్‌వేర్ కార్యాచరణను అందుబాటులోకి తీసుకొచ్చి, డెస్టినేషన్ ఆఫీసులో బదిలీ క్లెయిమ్‌ల ఆమోదం అవసరాన్ని ఇపిఎఫ్‌ఒ తొలగించినట్లు మంత్రిత్వశాఖ తన ప్రకటనలో తెలిపింది. ఇక నుంచి ట్రాన్స్‌ఫర్ ఆఫీస్ నుంచి ఉద్యోగి కొత్తగా చేరిన ఆఫీస్ పిఎఫ్ ఖాతాలోకి నగదు స్వయంచాలకంగా తక్షణమే బదిలీ అవుతుంది. ఫారమ్ 13 సాఫ్ట్‌వేర్ కార్యాచరణ కారణంగా ఉద్యోగి పన్ను చెల్లింపుదారుడా? కాదా? అనే విషయంతో పాటు పిఎఫ్ వడ్డీ కూడా నిర్ధారణ అవుతుంది. ఈ సులభతరం కారణంగా ప్రతి ఏడాది 1.25 కోట్లకు పైగా సభ్యులకు చెందిన సుమారు రూ.90 వేల కోట్ల నగదు బదిలీకి ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ట్రక్ డ్రైవర్లపై పనిభారం

- మోడీ ప్రభుత్వమే కారణం
- ఎఐటిడబ్ల్యూఎఫ్ విమర్శలు

ఇండియా న్యూస్ నెట్‌వర్క్-న్యూఢిల్లీ : దేశంలో ట్రక్ డ్రైవర్లపై పనిభారం ఉందని, వారు రోజుకు కనీసం 14 గంటలు పనిచేస్తున్నారనే నిజాన్ని అంగీకరించినందుకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఎఐటిడబ్ల్యూఎఫ్) కృతజ్ఞతలు తెలిపింది. వారిపై పనిభారం పెరగడానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణమని విమర్శించింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. గురువారం న్యూఢిల్లీలో ఇఎన్‌సిఎపి, ఐఆర్‌టిఇ నిర్వహించిన ఒక సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ట్రక్ డ్రైవర్లపై పనిభారం అధికంగా ఉందని, పనిభారం తగ్గించడానికి పని గంటలపై చట్టం తీసుకురావాలని కేంద్రప్రభుత్వం ఆలోచన చేస్తోందని తెలిపారు. దీనిపై ఎఐటిడబ్ల్యూఎఫ్ స్పందిస్తూ నిజానికి ట్రక్ డ్రైవర్లు రోజుకు 14 గంటలు చేయడం లేదని, రోజులు తరబడి పని చేస్తున్నారని తెలిపింది. అంతకు మించి నిజమైన చిత్రమేమిటంటే నేషనల్ పర్మిట్ ట్రక్కుల్లో ఇద్దరు డ్రైవర్లను నియమించాలనే నియమం గతంలో ఉండేదని, దీనిని మోడీ ప్రభుత్వమే ఉపసంహరించిందని ఎఐటిడబ్ల్యూఎఫ్ గుర్తు చేసింది. మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ (ఎంటిడబ్ల్యూ) చట్టం 1961 ఏ రవాణా కార్మికుడు కూడా రోజుకు 8 గంటలకు మించి పనిచేయకూడదని స్పష్టంగా నిర్దేశిస్తుందని తెలిపింది. మోడీ ప్రభుత్వం కొత్తగా మరొక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం లేదని తెలిపింది.

నేడు 'మత్స్యకార చేయూత'

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక వసతులు కల్పించనున్నట్లు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రకటించింది. చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే రూ.10 లక్షల పరిహారం ఇస్తోంది. ఇప్పటికే 63 మంది కుటుంబాలకు సాయం అందించింది.

మరో 80 కుటుంబాలకు సాయం అందించనున్నట్టు తెలిపింది. దీనికోసం రూ.8 కోట్లు కేటాయించింది.

కొనసాగుతున్న ఇకెవైసి ప్రక్రియ

అర్హులైన లబ్ధిదారుల నుంచి ఇకెవైసి వివరాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. వేట నిషేధ సాయానికి 1,29,178 మంది అర్హత సాధించగా, ఇప్పటివరకు 1,07,455 మంది మత్స్యకారుల వివరాలు సేకరించారు. మరో 21,723 మంది నుంచి వివరాలు సేకరించాల్సి ఉంది.

జిల్లాల వారీగా లబ్ధిదారుల సంఖ్య

జిల్లా పేరు	లబ్ధిదారులు	నంద్యాల	72
అల్లూరి సీతారామరాజు	21	ఎన్‌టిఆర్	582
అనకాపల్లి	12,441	పల్నాడు	118
అనంతపురం	1	పార్వతీపురం మన్యం	35
అన్నమయ్య	1	ప్రకాశం	5,305
బాపట్ల	12,008	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు	12,239
చిత్తూరు	1	శ్రీ సత్యసాయి	2
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ	11,136	శ్రీకాకుళం	15,537
తూర్పుగోదావరి	554	తిరుపతి	3,935
ఏలూరు	268	విశాఖపట్నం	11,356
గుంటూరు	249	విజయనగరం	4,803
కాకినాడ	24,694	పశ్చిమ గోదావరి	2,272
కృష్ణా	11,541	వైఎస్‌ఆర్ కడప	4
కర్నూలు	3	**మొత్తం**	**1,29,178**

ఉక్రెయిన్‌తో ఒప్పందానికి సిద్ధమే !

రష్యా విదేశాంగ మంత్రి వెల్లడి

మాస్కో : ఉక్రెయిన్‌తో ఒప్పందం చేసుకోవడానికి రష్యా సిద్ధంగానే వుందని విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ పేర్కొన్నారు. తాము ఒప్పందానికి సిద్ధంగానే వున్నామని, కానీ కొన్ని నిర్దిష్ట అంశాలు ఇంకా ఉన్నాయని, వాటిని పరిష్కరించుకోవాల్సిన అవసరం వుందని అన్నారు. ప్రస్తుతం ఆ పనుల్లో బిజీగా ఉన్నామని సెర్గీ గురువారం మీడియాతో పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రాయబారి స్టీవ్ విట్కాఫ్ శుక్రవారం రష్యాలో పర్యటిస్తున్నారు. కాల్పుల విరమణపై పుతిన్‌తో మరో దఫా చర్చలు జరపనున్నారు. చర్చల ప్రక్రియ సరైన దిశలో సాగుతోందని, వాషింగ్టన్‌తో చర్చలు కొనసాగుతాయని లావ్‌రోవ్ తెలిపారు. ఈ పరిస్థితులకు మూల కారణాలను పరిష్కరించాల్సిన అవసరం వుందని ట్రంప్ గుర్తించారని లావ్‌రోవ్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఒప్పందం అంశాలను వెల్లడించలేదన్నారు.

గురువారం తెల్లవారు జామున ఉక్రెయిన్ రాజధానిపై జరిగిన క్షిపణి, డ్రోన్ దాడుల్లో 12మంది మరణించారు. ఈ దాడులను తక్షణమే ఆపాలని ట్రంప్ పుతిన్‌ను కోరారు. ఈ దాడుల పట్ల తాను సంతోషంగా లేనని, ఇవి అవసరం లేదని, సరైన సమయం కూడా కాదని ట్రంప్ సోషల్ మీడియాలో వ్యాఖ్యానించారు..

ప్రజా ఐక్యతను రక్షించడానికి కృషి

- కార్మికలోకానికి సిఐటియు పిలుపు
- ఉగ్రదాడికి ఖండన

న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన క్రూరమైన ఉగ్రదాడిని సిఐటియు తీవ్రంగా ఖండించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ దారుణమైన దాడి ఉగ్రవాదం నుంచి వచ్చే నిరంతర ముప్పును, శాంతి-సామరస్యంపై దాని వినాశకరమైన ప్రభావాన్ని స్పష్టంగా గుర్తు చేస్తోందని ఈ ప్రకటనలో సిఐటియు గుర్తు చేసింది. పర్యాటకులపై దాడి కారణంగా పర్యాటకం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన అనేక మంది శ్రామిక ప్రజల జీవనోపాధి నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ దు:ఖ సమయంలో జమ్మూకాశ్మీర్ ప్రజలకు సిఐటియు సంఘీభావం ప్రకటించింది. భయంకరమైన, అనాగరిక నేరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్రాన్ని సిఐటియు డిమాండ్ చేసింది. దాడి నేపథ్యంలో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఉన్న జమ్మూకాశ్మీర్‌కు చెందిన విద్యార్థులు, వ్యాపారులు, కార్మికులపై విభజన శక్తులు బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నట్లు వస్తున్న వార్తలపై సిఐటియు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదుల హింసను కాశ్మీర్ సమాజం ఏకగ్రీవంగా ఖండించినా వారిని లక్ష్యంగా చేసుకుని దుర్మార్గపు ప్రచారం జరుగుతుందని సిఐటియు తెలిపింది. జమ్మూకాశ్మీర్ ప్రజలపై బెదిరింపులు, హింసాత్మక చర్యలు ఆమోదయోగ్యం కావని, విభజన శక్తులు చేసే ఇటువంటి దుష్ట కార్యకలాపాలు ఉగ్రవాదుల ఎజెండాకు మాత్రమే సహాయపడతాయని సిఐటియు హెచ్చరించింది. ఇటువంటి సమయంలో ప్రజల ఐక్యతను రక్షించడానికి, ఉగ్రవాదుల విధ్వంసక కార్యకలాపాలను ఎదుర్కొనడానికి కృషి చేయాలని సిఐటియు తన కార్యకర్తలు, సభ్యులు, కార్మికులు, సామాన్య ప్రజలకు పిలుపునిచ్చింది. అన్ని ప్రగతిశీల, ప్రజాస్వామ్య సంఘాలు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చింది.

మేధా పాట్కర్ అరెస్టు, విడుదల

న్యూఢిల్లీ : సామాజిక కార్యకర్త మేధా పాట్కర్‌ను శుక్రవారం ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌గా వున్న వి.కె.సక్సేనా 24ఏళ్ల క్రితం దాఖలు చేసిన ఒక పరువు నష్టం కేసులో ఏప్రిల్ 23న సాకేత్ కోర్టు మేధా పాట్కర్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో శుక్రవారం ఉదయం ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు ఆదేశాల మేరకు రూ. లక్ష జరిమానా చెల్లించడంతో సాయంత్రం 4:30 గంటలకు మేధా పాట్కర్ విడుదలయ్యారు.

2000 సంవత్సరంలో వి.కె.సక్సేనా దాఖలు చేసిన పరువునష్టం కేసులో మేధాపాట్కర్‌ను గతేడాది జులైలో దోషిగా నిర్ధారించారు. అనంతరం ఆమె ప్రొబేషన్‌పై విడుదలయ్యారు. ఈ నెల 8న జరిగిన ఈ కేసు విచారణలో మేధాప్కాటర్ 23వ తేదీన కోర్టుకు హాజరుకావాలని, ప్రొబేషన్ బాండ్లు, రూ.లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశించారు. 70 ఏళ్ల మేధాపాట్కర్ ఆ రోజున కోర్టుకు హాజరుకాలేకపోయారు. దీంతో జడ్జి పాట్కర్‌కు నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేశారు. తదుపరి విచారణ మే 3వ తేదీ నాటికి మేధాపాట్కర్ తమ ఆదేశాలను పాటించాలని జడ్జి స్పష్టం చేశారు. నర్మదా బచావో ఉద్యమం సమయంలో గుజరాత్‌లో ఒక ఎన్‌జిఒకు సక్సెనా చీఫ్‌గా ఉన్నారు. ఆ సమయంలో తన పరువుకు నష్టం కలిగించే విధంగా మేధాపాట్కర్ వ్యాఖ్యలు చేశారని సక్సేనా ఈ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. హైకోర్టులో అప్పీలు పెండింగ్‌లో ఉన్నందున విచారణను వాయిదా వేయాలని కోరుతూ మేధాపాట్కర్ తరపు న్యాయవాది అంతకుముందు ఒక దరఖాస్తును దాఖలు చేశారు. కోర్టు ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

Bank of India
Relationship beyond banking

విజయవాడ జోనల్ ఆఫీస్
#31-23-1A, పివిఆర్ కాంప్లెక్స్, ఫస్ట్ ఫ్లోర్, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 0866-2467758/ 2467786

SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారులు చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారి భౌతికంగా/నిర్మాణాత్మకముగా స్వాధీనం చేసుకొని క్రిందం తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి ఒక్కొక్క ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ బకాయిలు వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను **''ఏది ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు అక్కడ ఏదైతే ఎలా ఉందో అది అలానే''** పద్ధతిపై విక్రయించబడును. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

ఇ-వేలం తేది & సమయం: 27-05-2025 ఉ|| 10.00 గం.ల నుండి సా|| 5.00 గం. వరకు
(ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా విడివిడిగా ఒక్కొక్క ఖాతాకు ఇవ్వబడిన సంప్రదించు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును /ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీల వారి వ్యవ ప్రయాసాలు మరియు బాధ్యతపై లేదా ఇందుకు సంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి గల కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదేని వ్యవహరించుట కొరకు బ్యాంక్ వారు బాధ్యతవహించరు / బాధ్యులుకారు / జవాబుదారి కారు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను), 4) బ్యాంకుకు తెలియనందున, ఏదైన ఎస్‌ఆర్‌ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే బాధ్యత వహించవలెను.

క్ర. సం.	బ్రాంచ్ పేరు, రుణగ్రహీతలు / హామీదారులు / రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద)
1	**చెంచుపేట బ్రాంచి, తెనాలి:** మెస్సర్స్ శ్రీ లక్ష్మీ ప్రసన్న ఫ్లై యాష్ బ్రిక్స్ ఇండస్ట్రీస్ తరపున **శ్రీమతి రామిదేని వెంకట శిరీష, భర్త: చంద్రశేఖరరావు; బకాయిసొమ్ము: రూ.6,29,750.80 (అక్షరాల ఆరు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల యాభై రూపాయలు మరియు ఎనభై పైసలు మాత్రమే)** + 30-07-2023 తేదీనుండి నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, చార్జీలు. **డిమాండ్ నోటీసు తేది: 16-09-2023; స్వాధీనత నోటీసు తేది: 26-12-2023. స్థిరాస్తి యొక్క వివరణ:** గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ జిల్లా, దుగ్గిరాల గ్రామపంచాయతీ, దేవరపల్లి అగ్రహారం గ్రామము, పాత సర్వే నెం.డి.నెం.4, రీసర్వే నెం.15/19 నందు **శ్రీమతి రామిదేని వెంకట శిరీష అలియాస్ రామిదేని వెంకట శిరీష దేవి పేరునగల** య|| 0.23 1/4 సెంట్లు లేదా 940.89 చ||మీ|| ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** సర్కారు డొంక; **దక్షిణం:** రామిదేని చంద్రశేఖరరావు యొక్క ఖాళీస్థలము (కోడూరి శివనాగేంద్రమ్మ చేత అమ్మినది); **పడమర:** రామిదేని చంద్రశేఖరరావు యొక్క ఖాళీస్థలము; **ఉత్తరం:** తెల్లమేకల వెంకటేశ్వర్లు యొక్క ఖాళీస్థలము. **ఈ హద్దుల మధ్యలోని య|| 0.23 1/4 సెంట్లు లేదా 940.89 చ||మీ|| ఖాళీస్థలము.**
	స్వాధీనము రకము: సింబాలిక్; రిజర్వుధర: రూ.48,06,000/-; బయానా: రిజర్వుధరలో 10% అనగా రూ.4,80,600/-
2	**అరండల్‌పేట బ్రాంచి, గుంటూరు: 1) మెస్సర్స్ పల్నాడు ట్రేడర్స్ తరపున పార్టనర్స్: శ్రీ నాదెండ్ల హరిరామకృష్ణ, శ్రీ నాదెండ్ల అనీల్ కుమార్ మరియు హామీదారు: శ్రీమతి వడిగినేని శివలీలారాణి; బకాయిసొమ్ము: రూ.15,45,736.68 (అక్షరాల పదిహేను లక్షల నలభై ఐదు వేల ఏడు వందల ముప్పై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** + 22-06-2021 తేదీనుండి నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, చార్జీలు. **డిమాండ్ నోటీసు తేది: 21-08-2024; స్వాధీనత నోటీసు తేది: 02-01-2025.** **2) మెస్సర్స్ సుజయ్ ఎంటర్‌ప్రైజెస్ తరపున యజమాని: శ్రీ నాదెండ్ల శివశంకర్, మరియు హామీదారులు: శ్రీమతి వడిగినేని శివలీలారాణి మరియు శ్రీ నాదెండ్ల హరిరామకృష్ణ; బకాయిసొమ్ము: రూ.6,98,827.20 (అక్షరాల ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై ఏడు రూపాయలు మరియు ఇరవై పైసలు మాత్రమే)** + 30-07-2021 తేదీనుండి నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, చార్జీలు. **డిమాండ్ నోటీసు తేది: 21-08-2024; స్వాధీనత నోటీసు తేది: 02-01-2025.** **స్థిరాస్తి యొక్క వివరణ:** పల్నాడు జిల్లా (పూర్వము గుంటూరు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి టౌన్, డి.నెం. 223-2 నందు య|| 14.93 సెంట్లలో **హామీదారు శ్రీమతి వడిగినేని శివలీలారాణికి చెందిన** 99.00 చ||గ|| లేదా 82.77 చ||మీ|| విస్తీర్ణముగల స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **ఇది మెస్సర్స్ పల్నాడు ట్రేడర్స్ మరియు మెస్సర్స్ సుజయ్ ఎంటర్‌ప్రైజెస్ రెండు ఖాతాలకు సెక్యూరిటీగా విస్తరించబడినది. ఆస్తికి సరిహద్దులు: తూర్పు:** 15 అ|| వెడల్పుగల రోడ్డు-21.1 అ||; **దక్షిణం:** జెట్టి నళినీకి చెందిన స్థలము-42.6 అ||; **పడమర:** ప్లాట్ నెం.9, 10 & 11 - 21.1 అ||; **ఉత్తరం:** శ్రీమతి వడిగినేని శివలీలారాణి చేత అన్నంగి విష్ణువర్ధన్‌కు అమ్మిన స్థలము - 42.06 అ||. **ఈ ఆస్తి యొక్క కో-ఆర్డినేట్స్ అక్షాంశము: 16°40'N, రేఖాంశము: 80°15' E.**
	స్వాధీనము రకము: భౌతిక; రిజర్వుధర: రూ.5,90,000/-; బయానా: రిజర్వుధరలో 10% అనగా రూ.59,000/-
3	**గన్నవరం బ్రాంచి: శ్రీ కొక్కెరగడ్డ కన్నయ్య మరియు సహ-ఋణగ్రహీత: శ్రీమతి కొక్కెరగడ్డ స్రవంతి; బకాయిసొమ్ము: రూ.21,53,781.37 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల యాభై మూడు వేల ఏడు వందల ఎనభై ఒకటి రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు మాత్రమే)** + నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, చార్జీలు. **డిమాండ్ నోటీసు తేది: 19-07-2024; స్వాధీనత నోటీసు తేది: 15-10-2024. స్థిరాస్తి యొక్క వివరణ:** ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బండారుగూడెం గ్రామము & గ్రామపంచాయతీ, కనుమోలు ఏరియా, సమీప డి.నెం.3-40, ఆర్.యస్.నెం.55/4 నందు **శ్రీమతి కొక్కెరగడ్డ స్రవంతి పేరునగల** డాక్యుమెంట్ ప్రకారం మరియు SARFAESI వాల్యుయేషన్ మరియు ప్లాన్ ప్రకారం 435.60 చ||గ|| లేదా 365.904 చ||మీ|| విస్తీర్ణము. స్థలము విస్తీర్ణము 363.21 చ||గ|| (రోడ్డు విస్తీర్ణము ప్రాంతం మినహా) మరియు దీనిలో ప్లాన్ ప్రకారము ప్రతి అంతస్తు 635 చ||అ|| విస్తీర్ణము మరియు వాస్తవముగా 791 చ||అ|| విస్తీర్ణము కలిగిన ఫినిష్డ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు సెమీ ఫినిష్డ్ ఫస్ట్‌ఫ్లోర్ కలిగిన రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తి యొక్క హద్దులు: తూర్పు:** బర్రె రంగారావు యొక్క స్థలము; **దక్షిణం:** బర్రె చక్రధరరావు యొక్క స్థలము; **పడమర:** పంచాయతీ బజారు; **ఉత్తరం:** పంచాయతీ బజారు.
	స్వాధీనము రకము: సింబాలిక్; రిజర్వుధర: రూ.34,40,000/-; బయానా: రిజర్వుధరలో 10% అనగా రూ.3,44,000/-
4	**ఒంగోలు బ్రాంచి: శ్రీ రాయళ్ళ సాయికుమార్ & శ్రీ రాయళ్ళ అజయ్‌కుమార్ మరియు హామీదారు: శ్రీ అచ్యుత శ్రీనివాసరావు; బకాయిసొమ్ము: రూ.36,61,391.85 (అక్షరాల ముప్పై ఆరు లక్షల అరవై ఒక్క వేల మూడు వందల తొంభై ఒకటి రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు మాత్రమే)** + నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, చార్జీలు. **డిమాండ్ నోటీసు తేది: 07-05-2024; స్వాధీనత నోటీసు తేది: 02-08-2024. స్థిరాస్తి యొక్క వివరణ:** ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రార్ ఆఫీస్, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, ఒంగోలు రూరల్ గ్రామము, సర్వే నెం.150/2 నందు య|| 3.12 సెంట్లలోని య|| 2.45 సెంట్లలో 1000 చ||గ|| విస్తీర్ణముగల ప్లాట్ నెం.14, 15, 16, 17, 18 స్థలము ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** లేఅవుట్ ప్లాన్ ప్రకారము ప్లాట్ నెం.23&24 - 150 అ||; **దక్షిణం:** 40 అ|| వెడల్పుగల రోడ్డు - 60 అ||; **పడమర:** 40 అ|| వెడల్పుగల రోడ్డు - 150 అ||; **ఉత్తరం:** 40 అ|| వెడల్పుగల రోడ్డు - 60 అ||. ఈ హద్దుల మధ్యలోని 9000 చ||అ|| లేదా 1000 చ||గ|| విస్తీర్ణముగల ఆస్తిలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 1/20వ భాగము అనగా 50 చ||గ|| లేదా 41.8 చ||మీ|| స్థలము మరియు పైన పేర్కొన్న మొత్తం స్థలములో ''అమూల్య రెసిడెన్సీ'' పేరుతో నిర్మించిన రెసిడెన్షియల్ బిల్డింగ్ అపార్ట్‌మెంట్, డి.నెం.6-341(34), నాలుగవ అంతస్తులో 1200 చ||అ|| (కామన్ ఏరియా కలుపుకొని) విస్తీర్ణముని ఫ్లాట్ నెం.404 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ||అ|| కార్ పార్కింగ్‌తో సహా యావదాస్తి. 04-08-2020 తేదీగల రిజిస్టర్డ్ దస్తావేజు నెం.4813/2020 **శ్రీ రాయళ్ళ సాయికుమార్** పేరునగల ఆస్తి. **ఆస్తి యొక్క గూగుల్ కో-ఆర్డినేట్‌లు: అక్షాంశము: 15.5226N మరియు రేఖాంశము: -80.0312 E. నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నెం.404 కు హద్దులు: తూర్పు:** వరండా; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము మరియు లిఫ్ట్.
	స్వాధీనము రకము: భౌతిక; రిజర్వుధర: రూ.19,53,000/-; బయానా: రిజర్వుధరలో 10% అనగా రూ.1,95,300/-
5	**నందిగామ బ్రాంచి: శ్రీ షేక్ ఖాజా మొహిద్దీన్ మరియు శ్రీమతి షేక్ నగీన; బకాయిసొమ్ము: రూ.8,81,231.60 (అక్షరాల ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల ముప్పై ఒకటి రూపాయలు మరియు అరవై పైసలు మాత్రమే)** + 30-11-2022 తేదీనుండి నెలవారీ వడ్డీతో వర్తించే వడ్డీ మరియు వ్యయాలు, చార్జీలు. **డిమాండ్ నోటీసు తేది: 07-01-2023; స్వాధీనత నోటీసు తేది: 21-03-2023. స్థిరాస్తి యొక్క వివరణ:** యన్‌టిఆర్ జిల్లా (పూర్వము కృష్ణా జిల్లా), నందిగామ సబ్-రిజిస్ట్రీ, నందిగామ టౌన్ మరియు మండలం, చిన్నమసీదు ఎదురు, సమీప డి.నెం.20-91, సర్వే నెం.522/3ఎ నందు **శ్రీ షేక్ ఖాజా మొహిద్దీన్ పేరునగల** 38.72 చ||గ|| విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తి యొక్క హద్దులు: తూర్పు:** అన్నవరపు గిరిబాబు యొక్క ఆస్తి-20 లింకులు; **దక్షిణం:** ఉమ్మడి మార్గము-40 లింకులు; **పడమర:** 30 అ|| వెడల్పు రోడ్డు-20 లింకులు; **ఉత్తరం:** వల్లెపు దుర్గారావు యొక్క ఆస్తి-40 లింకులు.
	స్వాధీనము రకము: సింబాలిక్; రిజర్వుధర: రూ.16,34,000/-; బయానా: రిజర్వుధరలో 10% అనగా రూ.1,63,400/-

నియమ నిబంధనలు:
1) ఆస్తి వివరముల కొరకు https://baanknet.com మరియు https://www.bankofindia.co.in/tenders ను దర్శించండి.
2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా ''ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్'' ప్రక్రియ ద్వారా మాత్రమే నిర్వహించబడును.
3) కాగోరు బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి https://baanknet.com గ్లోబల్ ఇఎండి వ్యాలెట్‌కు డిపాజిట్ చేయవలెను.
4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడేంత నగదు కలిగియుండవలెను.
5) కొగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను.
6) ఇ-వేలము అమ్మకములో భాగముగా వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://baanknet.com మరియు https://www.bankofindia.co.in/tenders ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
7) అమ్మకము సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/tenders లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును.
8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి.
9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.
10) టిడియస్‌ను మరియు ఇతర చట్టబద్ధమైన బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొదలైనవి వేలం కొనుగోలుదారుడే భరించవలెను.

గమనిక: గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన / ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

తేది: 24.04.2025, ప్రదేశము: విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

ఇస్రో మాజీ చైర్మన్ కె.కస్తూరి రంగన్ మృతి పట్ల సూళ్లూరుపేట ఇస్రో ఉద్యోగులు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సిబ్బంది ఘన నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో తమకు ఉన్న పరిచయాన్ని పలువురు గుర్తు చేసుకున్నారు. 2003-09 మధ్య ఎంపిగా చేసిన సమయంలో సూళ్లూరుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న హెరిటేజ్ భవన అభివృద్ధికి నిధులు కేటాయించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అంతరిక్ష విజ్ఞాన శాస్త్రం, జాతీయ విద్యాభివృద్ధికి రంగన్ చేసిన విశేష కృషికి గుర్తింపుగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఆయనకు డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ డిగ్రీని ప్రదానం చేసిందని ఇన్‌ఛార్జి వైస్‌ఛాన్సలర్ అప్పారావు గుర్తు చేశారు. 2022లో క్యాంపస్‌లో జరిగిన స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారని, ఆయన మరణం శాస్త్రీయ విద్యావర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు.

డిఎస్‌సి నోటిఫికేషన్‌లో లోపాలు సరిచేయండి

- డివైఎఫ్‌ఐ ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి విడుదల చేసిన డిఎస్‌సి నోటిఫికేషన్‌లోని లోపాలను సరిదిద్ది అభ్యర్థులకు న్యాయం చేయాలని డివైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆ సంఘం ఆధ్వర్యాన విజయవాడలోని ధర్నా చౌక్‌లో శుక్రవారం ధర్నా జరిగింది. అధ్యక్షులు వై రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి రామన్న మాట్లాడుతూ.. నిరుద్యోగులు ఐక్యంగా అనేక పోరాటాలు చేసి మెగా డిఎస్‌సిని సాధించుకున్నారని తెలిపారు. ఇందులో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలను అనర్హులను చేసే విధంగా ప్రభుత్వం నిబంధనలు విధించిందని చెప్పారు. ఇంటర్, డిగ్రీ, పిజిలో 45 శాతం, 50 శాతం ఉండాలనే నిబంధనను తొలగించి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఇప్పటికే నిరుద్యోగులతో మగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారుల అనాలోచిత విధానాలు వల్ల ఎక్కువ మంది అభ్యర్థులకు అన్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎస్‌సి పరీక్షలతో పాటే ఎపిపిఎస్‌సిసి డిగ్రీ, జూనియర్ లెక్చరర్లు, తదితర పోస్టులకు పరీక్షలు నిర్వహించనుందని వివరించారు. దీంతోపాటు సిలబస్ రీత్యా అభ్యర్థులకు శిక్షణ పొందేందుకు 90 రోజుల సమయం ఇవ్వాలని కోరారు. ఒకే జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడేళ్లుగా నోటిఫికేషన్ లేదని, కావున అభ్యర్థుల వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు సమయంలో అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు ఇచ్చిన వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నెంబర్లు పనిచేయడం లేదన్నారు. ఎడిట్ ఆప్షన్, సబ్జెక్టు ఎంపికలను చూపిండం లేదని వివరించారు. తక్షణమే ఈ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరుద్యోగులు తరపున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పి కృష్ణ, విజయవాడ నగర అధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న డివైఎఫ్‌ఐ కార్యకర్తలు

చంద్రమౌళి పాడెమోస్తున్న మంత్రి సత్యకుమార్, ఎంపి రమేష్ తదితరులు

చంద్రమౌళికి అశ్రు నివాళి

- అధికార లాంఛనాలతో విశాఖలో అంత్యక్రియలు
- తరలివచ్చిన నగరవాసులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, కలెక్టరేట్ (విశాఖపట్నం)

జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన విశాఖ వాసి జిఎస్ చంద్రమౌళి అంత్యక్రియలు శుక్రవారం నగరంలోని కాన్వెంట్ జంక్షన్ వద్దనున్న శ్మశాన వాటికలో అధికార లాంఛనాలతో ముగి శాయి. ఈ అంత్యక్రియలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, కేంద్ర ప్రభుత్వం తరపున అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ హాజరయ్యారు. తొలుత బీచ్ రోడ్డు పాండురంగాపురంలోని చంద్రమౌళి నివాస ప్రాంతం నుంచి అంతిమయాత్ర ప్రారంభమైంది. చంద్రమౌళి కుటుంబీకులు, అభిమానులు, విశాఖ వాసులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతిమయాత్రలో పాల్గొన్నారు. పాండురంగాపురంలో చంద్రమౌళి భౌతికకాయం వద్ద మంత్రి అనిత శుక్రవారం ఉదయం నివాళులర్పించారు. చంద్రమౌళి భార్య నాగమణిని ఆమె ఓదార్చారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. విహార యాత్రకు వెళ్లిన పౌరులపై ఉగ్రవాదులు ఇలా దాడి జరపడం బాధాకరమన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉగ్రదాడి ఘటన తనను ఎంతగానో కలిచివేసిందన్నారు. భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబంతో సరదాగా గడపడానికి కాశ్మీర్ వెళ్లిన చంద్రమౌళి ఉగ్రదాడిలో మృతి చెందడం బాధాకరమన్నారు.

సిపిఎం నివాళి

పాండురంగాపురంలో చంద్రమౌళి భౌతికకాయానికి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జివిఎంసి పార్టీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, పి.మణి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ.. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కేంద్ర నిఘా వ్యవస్థ డొల్లతనం మరోసారి బయటపడిందన్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం నెలకొల్పి ప్రజలు, పర్యాటకుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో , కర్నూలు ఓల్డ్ సిటీలో నిరసనలు

ఉగ్రదాడిని ఖండించాలి

పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జమ్మూ కాశ్మీర్‌లో పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తుల ర్యాలీలు, నిరసనలు తెలిపారు, సిపిఎం, యుటిఎఫ్, సిపిఐ, ముస్లిము సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఉగ్రదాడిని ప్రతిఒక్కరూ ఖండించాలని పలువురు కోరారు. విజయనగరంలో నూరుల్ ముస్తఫా మస్జిద్ (చోటి మస్జిద్) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముదులాంతర్ల వద్ద జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యాన ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మృతులకు నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఎస్.కోటలో సిపిఐ ఆధ్వర్యాన, బొబ్బిలిలో కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యాన ర్యాలీలు చేశారు. ఏలూరు పవర్‌పేటలోని సిపిఎం కార్యాలయం నుంచి వసంత మహల్ సెంటర్ వరకూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి ప్రకాశం చౌక్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నరసాపురంలో ముస్లిములు పాల్గొన్నారు. ఆకివీడులో ముస్లిము అసోసియేషన్ సభ్యులు స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి మహాత్మా గాంధీ విగ్రహం మీదుగా జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేటలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. కర్నూలు ఓల్డ్ సిటీలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన తెలిపారు. పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. గుంటూరు బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయం నుండి లాడ్జీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉగ్రదాడిలో మరణించిన వారికి క్యాండిల్స్ వెలిగించి నివాళి అర్పించారు. సిపిఎం గుంటూరు కార్యాలయంలో, తాడేపల్లి మండలం కుంచనపల్లిలో క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. తాడేపల్లి సుందరయ్య నగర్, ఫిరంగిపురం నిరసన, పల్నాడు జిల్లా నకరికల్లు, ఫణిదంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు.

169 ప్రాంతాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 169 ప్రాంతాల్లో 40 డిగ్రీల కంటే అత్యధిక ఉష్ణోగ్రతలు శుక్రవారం నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాల్లో వైఎస్ఆర్ జిల్లా వేంపల్లెలో 42.9 డిగ్రీలు, నంద్యాల జిల్లా గాజులపల్లె, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.5 డిగ్రీలు, కర్నూలు జిల్లా లద్దగిరి, ప్రకాశం జిల్లా కొనకనమిట్లలో 42.4 డిగ్రీలు, అన్నమయ్య జిల్లా వత్తలూరు, విజయనగరంలో 42 డిగ్రీలు ఉన్నాయి. ఈ నెల 26న శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం, లక్ష్మీనరసుపేట, పాతపట్నం, విజయనగరం జిల్లా గరుగుబిల్లి, పాలకొండ మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీచే అవకాశముంది. వడగాడ్పులు వీచే మండలాల్లో శ్రీకాకుళంలో 1, విజయనగరం 15, పార్వతీపురం మన్యం 9, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2, తూర్పుగోదావరి జిల్లాలో గోకవరం మండలం ఉన్నాయి.

ఉగ్రదాడి మృతులకు హైకోర్టు నివాళి

ప్రజాశక్తి-అమరావతి

పహల్గామ్‌లోని పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని శుక్రవారం హైకోర్టు తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడిలో మరణించినవారికి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కోర్టు కార్యకలాపాలను నిలిపివేసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ మేరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

73 మందికి ఎంపిడిఒలుగా ఉద్యోగోన్నతులు

- పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనర్ కృష్ణతేజ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో పనిచేస్తున్న 73 మందికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా ఉద్యోగోన్నతులు కల్పించి 23 జిల్లాలకు కేటాయించినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ విఆర్ కృష్ణతేజ తెలిపారు. వీరిలో 32 మంది పరిపాలనా అధికారులు, 41 మంది ఉప మండల పరిషత్ అధికారులు ఉన్నారని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. డిజిఒ, డిఎల్‌పిఒ అధికారుల కార్యాలయంలో పనిచేస్తున్న మరో ఆరుగురు సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలనా అధికారులుగా ఉద్యోగోన్నతులు కల్పించినట్లు వెల్లడించారు. అయితే, అత్యధికంగా 10 మంది ఉద్యోగోన్నతి పొందిన ఎంపిడిఒలను శ్రీ సత్యసాయి జిల్లాకు కేటాయించగా, నంద్యాల, గుంటూరు, కాకినాడ జిల్లాలకు ఒక్కరిని కూడా కేటాయించలేదు.

ఆర్థిక సంక్షోభంలోనూ హామీలను అమలు చేస్తున్నాం

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో రూ.100 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. పిఠాపురంలో నిర్మించనున్న వంద పడకల ఆస్పత్రి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఆస్పత్రిని అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు. పిఠాపురంతో సహా ఆరు మండలాల ప్రజలకు ఆస్పత్రి ద్వారా సేవలందుతాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లోనే నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలి పారు. నియోజవర్గంలో 3,450 మంది మహిళలకు రూ.8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేశామన్నారు. రైతులకు రూ.26 లక్షలతో 2 వేల టార్పాలిన్లు, 50 శాతం రాయితీతో 103 వ్యవసాయ పరికరాలు అందించామని తెలిపారు. నియోజకవర్గంలో రూ.18.2 కోట్ల ఉపాధి నిధులతో 276 సిసి రోడ్లు, రూ.3 కోట్లతో బిటి రోడ్లు వేశామన్నారు. ఈ కారక్రమంలో కాకినాడ ఎంపి ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు హరిప్రసాద్, కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌విఎస్ఎన్.వర్మ, పెండెం దొరబాబు తదితరులు ఉన్నారు.

పవన్‌కల్యాణ్‌కి వినతి పత్రం ఇస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు

సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి

డిప్యూటీ సిఎంకు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుల వినతి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. పిఠాపురంలో డిప్యూటీ సిఎంను సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.రమణారావు, ఆర్‌వి.నరసింగరావు, రాష్ట్ర కోశాధికారి కెవి.గోపాలరావు, నాయకులు కరణం విశ్వనాథం, దేగల సత్యనారాయణ ఉన్నారు.

మారుతి సుజుకి బంపర్ డివిడెండ్

- ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.135
- క్యూ4లో రూ.3,711 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తన వాటాదారులకు బంపర్ బొనాంజ డివిడెండ్ ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)గాను తుది డివిడెండ్ కింద ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.135 డివిడెండ్‌ను అందించడానికి ఆ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.4,244.4 కోట్ల మొత్తాన్ని కేటాయించనున్నట్లు తెలిపింది. ఇది ఆ కంపెనీ చరిత్రలోనే అతిపెద్ద డివిడెండ్ కావడం విశేషం. ఇంతక్రితం 2023-24లో ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.125 చొప్పున మొత్తంగా రూ.3,930 కోట్ల డివిడెండ్‌ను అందించింది.

2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో మారుతి సుజుకి నికర లాభాలు 4.3 శాతం తగ్గి రూ.3,711 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.3,879 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.38,235 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో 6.4 శాతం పెరిగి రూ.40,674 కోట్లకు చేరింది. 2024-25లో మొత్తంగా 4.6 శాతం వృద్ధితో 22,34,266 యూనిట్లను విక్రయించింది. ఇందులో దేశీయ అమ్మకాలు 2.7 శాతం పెరగ్గా.. ఎగుమతుల్లో 17.5 శాతం వృద్ధి చోటుచేసుకుంది. భారత్‌లో మొత్తంగా 19,01,681 యూనిట్లను విక్రయించింది. శుక్రవారం బిఎస్‌ఇలో మారుతి సుజుకి షేర్ 1.81 శాతం లేదా రూ.214 తగ్గి రూ.11,685.90 వద్ద ముగిసింది.

బిఒఎం లాభాల్లో 23 శాతం వృద్ధి

పూణె : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 23 శాతం వృద్ధితో రూ.1493 కోట్ల నికర లాభాలు సాధించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా కీలక ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసినట్లు పేర్కొంది. పూణె కేంద్రంగా పని చేస్తోన్న ఈ బ్యాంక్ ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.1,218 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ4లో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.7,711 కోట్లకు పెరిగినట్లు రెగ్యులేటరీ సంస్థలకు బిఒఎం సమాచారం ఇచ్చింది. 2023-24 ఇదే క్యూ4లో 6,488 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇదే సమయం నాటికి 1.88 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు.. గడిచిన మార్చి ముగింపు నాటికి 1.74 శాతానికి పరిమితమయ్యాయి. నికర ఎన్‌పిఎలు ఏకంగా 0.25 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గిపోయాయి. వచ్చే ఐదేళ్లలో కొత్తగా 1,000 శాఖలను తెరువాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రతీ ఏడాది సగటున 200-220 శాఖలను ఏర్పాటు చేయాలని నిర్దేశించుకుంది.

ఐపిఒకు ప్రెస్టీజ్ హోటల్ వెంచర్స్ దరఖాస్తు

ముంబయి : హాస్పిటాలిటీ రంగంలోని ప్రెస్టీజ్ హోటల్ వెంచర్స్ లిమిటెడ్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. ఇందుకోసం ప్రతిపాదిత పత్రాలను (డిఆర్‌హెచ్‌పి) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) సమర్పించింది. ఈ ఇష్యూలో రూ.1,700 కోట్ల వరకు విలువ చేసే షేర్లను జారీ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ మార్గంలో ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరయిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.1,000 కోట్ల వరకు విలువ చేసే షేర్లు విక్రయించనుంది. ఒక్కో షేరు ముఖవిలువ రూ.5గా ఉంటుంది. సమీకరించిన నిధులను తమ అనుబంధ సంస్థల అప్పులు చెల్లించడానికి, కొత్త పెట్టుబడులు పెట్టడానికి, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం ఉపయోగించనుంది.

విడదల రజినికి ఊరట

- ఓ కేసులో అరెస్టు చేయొద్దని పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

మాజీ మంత్రి విడదల రజిని, పిఎ రామకృష్ణకు హైకోర్టులో శుక్రవారం ఊరట లభించింది. విజిలెన్స్ తనిఖీల పేరుతో తనను బెదిరించి రూ.2.2 కోట్లను వసూలు చేశారని పేర్కొంటూ స్టోన్ క్రషర్ యజమాని ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో అరెస్టు చేయరాదని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్లకు బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) (సిఆర్‌పిసి సెక్షన్ 41(ఏ)) కింద నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలని ఎసిబిని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ టి మల్లికార్జునరావు ఉత్తర్వులు జారీ చేశారు. 'పిటిషనర్లు దర్యాప్తుకు సహకరించాలి. కేసు విషయాలు వెల్లడించరాదు. దర్యాప్తును అడ్డుకోరాదు. సాక్షులను ప్రభావితం చేయరాదు. వారం రోజుల్లో నివాస వివరాలను అఫిడవిట్ రూపంలో దర్యాప్తు అధికారికి సమర్పించాలి' అని షరతులు విధించారు. ఈ కేసులో నిందితుడైన విడదల రజిని మరిది గోపిని ఇది వరకే పోలీసులు అరెస్టు చేశారు.

ఉపేందర్‌రెడ్డి పిటిషన్‌పై 27న విచారణ

మద్యం కేసులో నిందితుడు రాజ్ కసిరెడ్డిని ఎసిబి ప్రత్యేక కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాల్ చేస్తూ ఆయన తండ్రి ఉపేందర్‌రెడ్డి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. తన కొడుకును అదుపులోకి తీసుకొనేప్పుడు అధికారులు నిబంధనలు అమలు చేయలేదని, అరెస్టు అక్రమమనే అత్యవసర పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారణ చేపట్టింది. తొలుత ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది టి విష్ణుతేజ కల్పించుకుని, లంచ్‌మోషన్ పిటిషన్ కాపీ తమకు అందలేదని, తమకు ముందుగా సమాచారం కూడా ఇవ్వలేదని చెప్పారు. దీంతో పిటిషన్‌ను ఈ నెల 27న విచారిస్తామని జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు ప్రకటించారు.

ఆరుగురు వైద్యులపై చర్యలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆరుగురు ప్రభుత్వ వైద్యులపై సమగ్ర దర్యాప్తు జరిపి క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులకు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరిం టెండెంట్ ఇందిరా దేవి ఆస్పత్రికి రాకుండానే హాజరు రిజిస్టర్‌లో సంతకా లు చేశారని తెలిపారు. ఎమ్మిగనూరు ఏరియా ఆస్పత్రి సివిల్ సర్జన్ స్పెషలిస్టు సుధా అయ్యాగారి అనుమతులు లేకుండా ఏడాదిపాటు విధులకు దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. ఏలూరు ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు ఎన్ రాజేంద్రప్రసాద్, టి రామ్మోహన్‌రావు, స్వర్ణ, శ్రీనివాసులు తప్పుడు వైకల్య ధ్రువపత్రాల్ని జారీ చేశారని తెలిపారు. ఈ ముగ్గురిపై పెద్ద మొత్తంలో పెనాల్టీ విధించేందుకు శాఖాపరమైన విచారణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య అధికారి పి వెంకటరమణయ్య కార్పొరేషన్‌కు రావాల్సిన దాదాపు రూ.12 కోట్ల ఆదాయం వసూలు విషయంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఇందుకు సంబంధించిన అధికారుల పనితీరును పర్యవేక్షించడంలో విఫలమయ్యారని ఎసిబి నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. వెంకటరమణయ్యపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నర్సింగ్ సేవల అవార్డులకు దరఖాస్తులు

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా మే 12న అందించే ఉత్తమ నర్సింగ్ సేవల అవార్డులకు ఆంధ్రప్రదేశ్ మిడ్‌వైఫరీ కౌన్సిల్ దరఖాస్తులను ఆహ్వానించింది. వివిధ కేటగిరిల్లో ఉత్తమ సేవల్ని అందించిన వారికి ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు-2025 ప్రదానం చేయనున్నట్లు కౌన్సిల్ రిజిస్ట్రార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అర్హత ప్రమాణాలు, దరఖాస్తు, మార్గదర్శకాలు ఆంధ్రప్రదేశ్ నర్సింగ్, ఎపిఎన్ఎంసి వెబ్‌సైట్ ష్ట్రఎఱం.ఖజూ.అఱఉ.ఱఅలో ఉన్నాయని, ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ప్రత్యక్షంగా గానీ, పోస్టు, కొరియర్ ద్వారా గానీ పంపాలని తెలిపారు.

స్టీల్ రీబార్‌కు ప్రత్యామ్నాయంగా జిఎఫ్‌ఆర్‌పి రీబార్ : ఒలెక్ట్రా ఆవిష్కరణ

ప్రజాశక్తి - హైదరాబాద్

మౌలిక సదుపాయాల రంగంలోని ప్రముఖ ఎలెక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా కీలకమైన సాంకేతిక పురోగతిని సాధించినట్లు ప్రకటించింది. కాంక్రీట్‌లో వినియోగించే స్టీల్ రీబార్‌కు ప్రత్యామ్నాయంగా అత్యాధునిక గ్లాస్ ఫైబర్ రీఇన్‌ఫోర్స్డ్ పాలిమర్ రీబార్ (జిఎఫ్‌ఆర్‌పి)ని అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. హైదరాబాద్‌లో జరుగుతున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) వార్షిక బడ్జెట్ సమావేశాల్లో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణారెడ్డి శుక్రవారం జిఎఫ్‌ఆర్‌పి రీబార్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా సిఎండి కెవి ప్రదీప్, మేఘా గ్రూప్ డైరెక్టర్లు సిహెచ్ సుబ్బయ్య, బి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు సాంప్రదాయ ఉక్కుతో పోల్చితే ఒలెక్ట్రా ఎఫ్‌ఆర్‌పి రీబార్ గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుందని కెవి ప్రదీప్ తెలిపారు. ఇది సాంప్రదాయ ఉక్కు కన్నా దాదాపు రెట్టింపు బలం కలిగి ఉంటుందన్నారు. ఉక్కు కన్నా నాలుగు రెట్లు తేలికగా ఉంటుందన్నారు. ఈ విప్లవాత్మక ఉత్పత్తిని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నిర్మాణ రంగంలో ఒలెక్ట్రా అధికారిక ప్రవేశాన్ని ఇది సూచిస్తుందన్నారు. దీనిని ఇండస్ట్రియల్ ఫ్లోరింగ్, పేవ్‌మెంట్లు , వంతెన డెక్‌లు, ప్రీకాస్ట్ నిర్మాణాల్లో వినియోగించవచ్చన్నారు.

ఎస్‌బిఐ లైఫ్‌కు రూ.813 కోట్ల లాభాలు

ముంబయి : గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 0.3 శాతం స్వల్ప వృద్ధితో రూ.813 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.810 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ4లో నికర ప్రీమియం ఆదాయం 5 శాతం తగ్గి రూ.23,861 కోట్లుగా చోటు చేసుకుంది. ఎస్‌బిఐ లైఫ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఎయుఎం) 15 శాతం పెరిగి రూ.4.48 లక్షల కోట్లకు చేరింది.

మహీంద్రాకు 10 వేల అల్యూమినియం బ్యాటరీ ఎన్‌క్లోజర్‌లు

- అందజేసిన హిందాల్కో

ముంబయి : ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన లోహాల కంపెనీ హిందాల్కో ఇండస్ట్రీస్ శుక్రవారం ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రాకు అత్యాధునిక ఎస్‌యువిఎస్-బిఇ6, ఎక్స్‌ఇవి 9ఇ కోసం 10,000 అల్యూమినియం బ్యాటరీ ఎన్‌క్లోజర్‌లను విజయవంతంగా డెలివరీ చేసినట్లు వెల్లడించింది. వీటిని తమ చక్కన్ ఫ్యాక్టరీలో తయారు చేశామని హిందాల్కో ఇండస్ట్రీస్ ఎండి సతీష్ పాయ్ తెలిపారు. ఈ ప్రయాణంలో మహీంద్రాతో భాగస్వామ్యం చేసుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఎస్‌వి అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

ప్రజాశక్తి - తిరుమల

హైదరాబాద్‌కు చెందిన అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ (వెటిరో ట్రైల్స్) సంస్థ శుక్రవారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం ఇచ్చింది. ఈ మేరకు తిరుమలలోని టిటిడి చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బిఆర్ నాయుడుకు ఆ సంస్థ ప్రతినిధి బి రమేష్ విరాళం డిడిని అందజేశారు.

తేనెటీగల దాడిలో పలువురికి గాయాలు

- డిజె పాటల వల్ల కదిలిన తేనె పట్టు

ప్రజాశక్తి - కురుపాం (మన్యం జిల్లా)

డిజె పాటల వల్ల చెట్టు మీద తేనె టీగల పట్టు కదిలిందంతో అవి పలువురిపై దాడి చేశాయి. ఈ సంఘటన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శివన్నపేటలో ఓ వివాహ కార్యక్రమం సందర్భంగా డిజె పాటలతో ఊరేగింపు జరిగింది. కురుపాం నుంచి శివన్నపేటకు వెళ్లే దారి వద్ద ఓ చెట్టుకు ఉన్న తేనె పట్టు కదిలింది. దీంతో సుమారు 50 మందిపై తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో గాయాల పాలైన వారిని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పెళ్లి బస్సు క్లీనర్ నాగేశ్వరరావు పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ ఇదే చెట్టు వద్ద నుంచి పలుమార్లు తేనెటీగల దాడికి గురై జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రాణాపాయస్థితి నుంచి బయటపడిన సంఘటనలు ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి తేనె తుట్టెను తొలగించాలని వారు కోరారు.

వడదెబ్బతో బాలిక మృతి

ప్రజాశక్తి - పెద్దపప్పూరు (అనంతపురం)

కె.గౌతమి (ఫైల్)

వడదెబ్బతో బాలిక మరణించిన సంఘటన అనంతపురం జిల్లా పెద్దపప్పూరు మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... చాగల్లు గ్రామానికి చెందిన కె.గౌతమి (10) అదే గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. వేసవి సెలవుల నేపథ్యంలో గురువారం ఇంటి వద్ద ఆడుకుంటూ స్పృహ తప్పి కింద పడిపోయింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం బాలిక మృతి చెందింది. వడదెబ్బ లక్షణాలతో బాలిక మృతి చెందినట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

తప్పుడు ప్రచారాలపై చట్టపరమైన చర్యలు

- ఉర్సా క్లస్టర్స్ కో-ఫౌండర్ సతీష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వైసిపి కుట్రలు, తప్పుడు ప్రచారాలు చేస్తోందని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉర్సాక్లస్టర్స్ సహ వ్యవస్థాపకులు సతీష్ అబ్బూరి తెలిపారు. వైసిపి నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. 21 సెంచరి ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ప్రోపర్టీ ప్రైవేట్ లిమిటెడ్‌లో తాను గానీ, తన భార్య గానీ ఎలాంటి పదవులు చేపట్టలేదని తెలిపారు. వైసిపి నేతల ఆరోపణలు నిరాధారమని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపి మాజీ ఎంపి కేశినేని నాని తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే చూపిం చాలని, లేదంటే వాటిని బహిరంగంగా వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎంఎస్‌ఎంఇలకు మద్దతుగా పోర్టల్

- కార్పొరేషన్ ఛైర్మన్ శివశంకరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్‌ఎంఇలకు మద్దతుగా ఎంఎస్‌ఎంఇ-1 పోర్టల్‌ను ప్రారంభించనుందని ఎపి ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎంఎస్‌ఎంఇడిసి) ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా ఎంఎస్‌ఎంఇలకు సంబంధించి అన్ని కమ్యూనికేషన్లు, సమస్యలు పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. అలాగే ఒప్పందాలపై ట్రాకింగ్ కోసం ప్రత్యేకంగా మరో పోర్టల్‌ను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఎపి ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ సంయుక్తంగా విజయవాడలో రెండురోజుల పాటు జరిగిన ఇంటర్నేషనల్ రివర్స్ బయ్యర్ సెల్లర్ మీట్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. ఎంఎస్‌ఎంఇలు అంతర్జాతీయ మార్కెట్‌వైపు దుసూకెళ్లాలనే సంకల్పంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. శిక్షణ, సామర్థ్య అభివృద్ధి, ట్రేడ్ ఫెసిలిటేషన్ వంటి అంశాల్లో ప్రభుత్వ మద్దతు ఎప్పటికీ కొనసాగుతుందని చెప్పారు. ఎఫ్ఐఇఓ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న మార్కెటింగ్ మద్దతుతోపాటు రాష్ట్రంలో ఉన్న విధాన సహకారం, పోర్ట్ ఆధారిత మౌలిక సదుపాయాలు రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి వైపు తీసుకెళ్తాయని చెప్పారు. ఈ సదస్సులో మొత్తం 51 అవగాహన ఒప్పందాలు, వ్యాపార ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్రంలోని 300కు పైగా ఎంఎస్‌ఎంఇలు తమ ఉత్పత్తులను అగ్రో అండ్ ఫుడ్ ప్రోసెసింగ్, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్, ఇంజినీరింగ్ గూడ్స్ తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి.

ఇళ్లు కూల్చడమే అభివృద్ధా?

- నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం కమ్యూనిస్టులు
- డిప్యూటీ స్పీకర్ అనుచిత వ్యాఖ్యలపై బలరాం ఆగ్రహం

ఆకివీడులో అక్రమ నిర్మాణం చూపుతున్న గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

'నీతి, నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం కమ్యూనిస్టులే. మీకు తెలియకపోతే మీ వాళ్లని అడగండి.. లేకుంటే మీ పార్టీ నేతలను అడిగి తెలుసుకోండి' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజుకు సూచించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుపై డిప్యూటీ స్పీకర్ వ్యాఖ్యలు అవమానకరంగా, అసభ్యకరంగా ఉన్నాయని తెలిపారు. గుడిసెలు తొలగించి అభివృద్ధి అంటే ఎవరూ హర్షించరన్నారు. ప్రభుత్వ పోరంబోకు భూముల్లో ఇళ్లు వేసుకుంటే వారికి పట్టాలు ఇవ్వాలని, కోర్టు తీర్పులు, ప్రభుత్వాలు, జిఒలు చెబుతున్నాయని విషయాలు తెలుసుకోవాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జెవిఎన్.గోపాలన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావుతో కలిసి ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రఘురామకృష్ణరాజు నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. అసభ్య పదజాలాన్ని ఉపయోగించే వ్యక్తి డిప్యూటీ స్పీకర్ పదవికి అనర్హుడని శ్రీనివాసరావు అన్నారని వివరించారు. బతికిపోయావంటూ చేసిన తాటాకు చప్పుళ్లకు కమ్యూనిస్టులు బెదిరిపోరన్నారు. రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కమ్యూనిస్టులు అంటే విలువలు కలిగిన వారనే విషయం మీ కుటుంబంలో ఎవరిని అడిగినా చెబుతారన్నారు. పేదలకు వ్యతిరేకంగా ఉన్న రఘురామకృష్ణరాజు వ్యవహారాలు ఇండిస్ట్రే అనుచితంగా నోరు పారేసుకోవడం దారుణమన్నారు. 'మా పార్టీ నేతలు మీ మాదిరి ఊసరవెల్లిలా పార్టీలు మారలేదని, పదవి కోసం పార్టీల గడప దగ్గర పడిగాపులు పడలేదని, ఆర్థిక నేరాలు చేయలేదని, ప్రజాధనాన్ని లూటీ చేసిన వ్యక్తి కాదని' తెలిపారు. గత ఎన్నికల్లో ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పగలరా? అని రఘురామ కృష్ణరాజును ప్రశ్నించారు. జిల్లాలో కాలుష్య సమస్యపై పోరాడిన ఘనత సిపిఎందే అని తెలుసుకోవాలని హితవుపలికారు. దాని ఫలితంగా నాటి టిడిపి ప్రభుత్వం జిల్లాలో 19 పరిశ్రమల వల్లే తీవ్రంగా కాలుష్యం వస్తుందని సర్వే చేసి తేల్చిందన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడే రఘురామకృష్ణరాజుకు భీమవరంలోని యనమదుర్రు డ్రెయిన్, వెంకయ్య వయ్యేరు, బొండాడ డ్రెయిన్, గొంతేరు నదిలో ఉన్న కాలుష్యాలు కనబడలేదా? అని ప్రశ్నించారు. పేదల నుంచి కాలుష్యం వస్తోందని చెబుతున్నారు, వారికి డ్రెయినేజీ నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కదా? అని నిలదీశారు. అభివృద్ధి గురించి మాట్లాడే డిప్యూటీ స్పీకర్‌కు గరగపర్రు, జక్కరం వంతెనలు కనబడలేదా? అని ప్రశ్నించారు. ఆక్వా రైతులు ధర లేక నష్టపోయారని, రైతుల ధాన్యం అయినకాడికి అమ్ముకోవాల్సి వస్తోందని, ఉపాధి కార్మికులకు వేతనాలు చెల్లించడంలేదని, దళితులకు కనీసం శ్మశాన వాటికలు కూడా లేవని గుర్తించాలన్నారు. కులాల వారీగా ప్రజలను విభజించడం, అంబేద్కర్ ఫ్లెక్సీని చింపడం వంటి చర్యలకు పాల్పడే వారి తరఫున మాట్లాడుతున్నారని డిప్యూటీ స్పీకర్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జెవిఎన్.గోపాలన్ మాట్లాడుతూ.. రఘురామకృష్ణరాజు తన రాజకీయ ప్రత్యర్థులను విమర్శించడానికి, బురద చల్లడానికి, ప్రచారం చేసుకోవడానికి రచ్చబండ పేరుతో ఆరోపణలు చేస్తున్నారని, నేడు ఆ రచ్చబండను రొచ్చుబండగా మార్చివేశారని విమర్శించారు. నియోజకవర్గంలో సుమారు వెయ్యి కుటుంబాలను ఆయన కూల్చివేయించారని, సుమారు రూ.40 కోట్ల ఆస్తిని ధ్వంసం చేయించారని తెలిపారు. బాధితులను పరామర్శించడానికి ఉండి నియోజకవర్గంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పర్యటిస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారా? అని నిలదీశారు. ఉండిలో పి4 రివర్స్‌లో నడుస్తోందన్నారు. ఆకివీడులో రఘురామకృష్ణరాజు కుటుంబ సభ్యులు సర్వే నెంబర్ 475, 316ల్లో అడ్డగోలుగా నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్‌లు కన్పించడం లేదా? అని నిలదీశారు. ఇప్పటికైనా బెదిరింపులు, అసభ్యకర మాటలను మాని పేదలకు న్యాయం చేయాలని కోరారు.

ఆధారాలు లేని కేసులతో వేధింపులు

- వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కూటమి పాలన అన్యాయంగా సాగుతోందని, ఆధారాలు లేని కేసులు పెట్టి వైసిపి నాయకులను వేధిస్తున్నారని వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి నాయకులపై పెట్టిన కేసుల్లో ఎక్కడా ఆధారాలు లేవని, కేసులు పెట్టడం కోసం ఫిర్యాదులు సృష్టిస్తున్నారని తెలిపారు. కేసులు పెట్టిన పోలీసులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు తీసుకోవడం లేదని, వాటిపైనా కోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తామని అన్నారు. అధికార పార్టీ సోషల్ మీడియాలో అన్యాయంగా విమర్శలు చేస్తుంటే కనీసం పట్టించుకోవడం లేదని, ప్రతిపక్షం వాళ్లు పోస్టు పెడితే వెంటనే మరీ కేసులు పెడుతున్నారని, డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులను అరెస్టుతో ఉద్యోగుల్లో తీవ్ర భయం పట్టుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారితే ఇప్పుడు కేసులు పెట్టిన పోలీసులు, వారిని ప్రోత్సహించిన వారి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. రాజధాని విషయంలో ఎంతవరకు అవసరమో అంత వరకే కట్టుకుంటే సరిపోతుందని, అనవసరంగా అప్పులు చేసి వాటిని మరలా ప్రజల నుండి వసూలు చేసే పనిపెట్టుకుంటే ఇప్పటికే అల్లాడుతున్న ప్రజలు మరీ ఇబ్బందుల్లో పడతారని తెలిపారు. గతంలో తాము అప్పులు తీసుకొస్తే కేంద్రానికి లేఖలు రాసిన టిడిపి నాయకులు, ఇప్పుడు అదనపు గనులు, ఆదాయాలు ఉన్నాయనే పేరుతో ఎపిఎండిసిని తాకట్టు పెట్టే పనిచేస్తున్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు.

రికార్డుల్లో లేని 4.4 లక్షల కుటుంబాలు

- పి-4 నేపథ్యంలో మరోసారి సర్వే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా జరుగుతున్న ఇళ్ల సర్వేలో ఈ విషయం వెలుగుచూసింది. దాదాపు నాలుగున్నర లక్షల కుటుంబాల వివరాలు తెలియాల్సి ఉందని తేలింది. వీరిలో ఎక్కువ మంది పేదలే! పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి-4లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల స్థితిగతుల వివరాలు సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే 4.47 లక్షల కుటుంబాల వివరాలు వెల్లడి కావడం లేదని తేలింది. ఒకచోట నుండి మరోచోటకి మారి ఆధార్ కార్డులో చిరునామా మార్చుకోనందున ఈ పరిస్థితి ఏర్పడిందని తొలుత భావించారు. అయితే, మరోసారి నిర్వహించిన సర్వేలో కొత్తగా తొమ్మిది వేల కుటుంబాల చిరునామాలు మాత్రమే ఎకరించగలిగినట్లు తెలుస్తోంది. మొత్తం వివరాలు లభ్యమైతేనే దిగువ స్థాయి వారికి ఆర్థికంగా సాయం చేసే అంశం కొలిక్కి వస్తుందని అంటున్నారు. సర్వే సజావుగా నిర్వహిస్తే కొత్త ప్రాంతాల్లో ఉన్న వారి వివరాలు ఆ ప్రాంతంలోని సచివాలయాల సర్వేలో వెల్లడయ్యే అవకాశాలు ఉంటాయి. పాత సచివాలయాల సర్వేలో కనిపించకుండా పోయిన కుటుంబాల వివరాలు ఇతర ప్రాంతాల్లో కూడా వెలుగుచూడలేదంటే సర్వేలో లోపం ఉందన్న వాదన క వినిపిస్తోంది.

రాజధాని జిల్లాల్లోనే ఎక్కువ

వివరాలు తెలియని కుటుంబాల్లో ఎక్కువగా గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోనే అధికంగా ఉండడం విశేషం. ఈ రెండు జిల్లాల్లోనే ఏకంగా 73 వేల కుటుంబాలకుపైగా వివరాలు లేవని సమాచారం. విశాఖలో కూడా మరో 41 వేల కుటుంబాల వివరాలు తెలీడంలేదు. ఈ వివరాల కోసం ఇప్పుడు అధికారులు ఆరా తీస్తున్నారు.

సిబిఐ పేరుతో బెదిరింపులు

- రూ.30 లక్షలు స్వాహా

ప్రజాశక్తి - కొత్తపేట (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

సిబిఐ అధికారులమంటూ రిటైర్డ్ ఉద్యోగినిని బెదిరించి రూ.30 లక్షలను సైబర్ నేరగాళ్లు కాజేశారు. ఈ సంఘటన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. కొత్తపేట ఎస్ఐ జి.సురేంద్ర తెలిపిన వివరాల మేరకు... కొత్తపేట న్యూ బ్యాంక్ కాలనీకి చెందిన కొయ్య సత్యవతి, శ్రీనివాస్ భార్యభర్తలు. సత్యవతి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో, శ్రీనివాస్ డిఆర్‌డిఎలో ఉద్యోగులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. రిటైర్డ్ అయిన సందర్భంలో వచ్చిన బెనిఫిట్స్ సొమ్మును బ్యాంకులో ఉంచుకున్నారు. సత్యవతికి ఈ నెల 16న సిబిఐ అధికారులమంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. 'మీపై సిబిఐ అరెస్టు వారెంట్ ఉంది' అంటూ బెదిరించారు. రూ.30 లక్షలు ఇస్తే వారెంట్ లేకుండా చేస్తామని నమ్మబలికారు. ఈ నెల 16 నుంచి 22 వరకూ తరచూ ఫోన్లు చేసి ఆమెతో మాట్లాడారు. సిబిఐ అధికారులుగా నమ్మిన ఆమె ఈ నెల 22న ఆర్‌టిజిఎస్ ద్వారా రూ.30 లక్షలు బదిలీ చేసింది. అనంతరం వారికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. తాను మోసపోయానని గుర్తించి కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని ఆమె తెలిపారు. వారి సహకారంతో కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది.

ఎఐతో పాలనకు సన్నాహాలు

- మే 12 నుంచి రెండు దశల్లో శిక్షణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృత్రిమ మేథ సాయంతో రాష్ట్రంలో వేగవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. దీనిలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)పై 300 మంది అధికారులకు రెండు రోజులుగా ఇస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంటు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో 20కు పైగా కీలక విభాగాల నుంచి ఉన్నతాధికారులు, పరిశ్రమల నిపుణులు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రతినిధులు కలిసి రోడ్‌మ్యాప్‌ను రూపొందించారు. రెండోరోజు జరిగిన వర్క్‌షాప్‌లో 100 మంది ఎఐ ఛాంపియన్లు, 200 మంది ఎఐ క్యాటలిస్టులకు శిక్షణ ఇచ్చారు.

సేవాభావంతో విధులు నిర్వహించండి

- నాసన్‌లో ఐఆర్‌ఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో పంకజ్‌చౌదరి

ప్రజాశక్తి-గోరంట్ల (సత్యసాయి జిల్లా)

ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ (ఐఆర్‌ఎస్)లో శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లోకి వెళ్తున్న వారు సేవాభావం, దేశభక్తితో విధులు నిర్వహించాలని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమీ (నాసన్)లో 75వ ఐఆర్‌ఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంకజ్ చౌదరి మాట్లాడుతూ... భారత మిత్ర దేశమైన భూటాన్ అధికారులు నాసన్‌లో శిక్షణ పొందడం ఇరు దేశాల మైత్రికి దోహద పడుతుందన్నారు.స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలతో పేద బలహీన వర్గాల యువతీ యువకులకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భవిష్యత్తులో మరింత మంది సమర్థత కలిగిన అధికారులు దేశ సేవ చేయడం కోసం నాసన్ అకాడమీ నుంచే తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిబిఐసి బోర్డు మెంబర్ అరుణ నారాయణ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

42 మంది శిక్షణ పూర్తి

పాలసముద్రం నాసన్ అకాడమీ రెండవ బ్యాచ్‌లో42 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరిలో 25 మంది పురుషులు, 17 మంది మహిళా అధికారులు ఉన్నారు. వీరిలో రాయల్ గవర్నమెంట్ ఆఫ్ భూటాన్‌కు చెందినవారు ఐదు మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు.

చీరాల మాజీ ఎంపిపిపై పోక్సో కేసు

- నిందితుడికి సహకరించినందుకు అరెస్టు

ప్రజాశక్తి-చీరాల (బాపట్ల జిల్లా)

చీరాల మాజీ ఎంపిపి, వైసిపి నేత గవిని శ్రీనివాస్ యాదవ్‌పై బాపట్ల జిల్లా చీరాల రెండో పట్టణ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....చీరాల మండలం గమనివారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు శివ నాగరాజు అనే యువకుడు ఓ బాలిక (17)ను ప్రేమించాడు. ఈ నెల 17న బాలికను తన ఇంటి నుంచి తీసుకుని శ్రీశైలానికి వెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు 18న రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో 19న బాలికను వారి తల్లిదండ్రుల ఇంటి వద్ద నిందితుడు వదిలి వెళ్లిపోయాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శివ నాగరాజును అదుపులోకి తీసుకొని.. రిమాండ్‌కు పంపించారు. శివనాగరాజుకు గవినివారిపాలేనికి చెందిన చిదరబోయిన శ్రీను, గోపి, శ్రీనివాసరావు సహకరించినట్లు విచారణలో తేలడంతో వారిపైనా పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. శుక్రవారం గోపి, శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి.. రిమాండ్‌కు తరలించారు. శ్రీను పరారీలో ఉన్నాడు.

'స్కూటీ'పై రక్తపు మరకలు.!

- వీరయ్యచౌదరి హత్యకు వినియోగించినదిగా అనుమానిస్తున్న పోలీసులు
- డిఎస్‌పి, క్లూస్ టీం పరిశీలన

ప్రజాశక్తి-చీమకుర్తి (ప్రకాశం జిల్లా)

చీమకుర్తిలోని ఓ డాబా వద్ద రక్తపు మరకలతో ఉన్న స్కూటీని పోలీసులు శుక్రవారం గుర్తించారు. నాగులుప్పలపాడు మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసులో నిందితులు ఈ స్కూటీని వినియోగించినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. చీమకుర్తిలోని తూర్పు బైపాస్ జంక్షన్ సమీపంలో ఆర్ఎస్ డాబా సెంటర్లో రోడ్డు పక్కన రెండు రోజుల క్రితం ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు స్కూటీని వదిలిపెట్టి వెళ్లారు. శుక్రవారం ఉదయం పోలీసులు రక్తపు మరకలతో ఉన్న ఆ స్కూటీని గుర్తించింది. ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో ఒంగోలు డిఎస్‌పి ఆర్ శ్రీనివాసరావు, చీమకుర్తి సిఐ ఎం సుబ్బారావు అక్కడకు చేరుకున్నారు. క్లూస్ టీమ్‌ను పిలిపించి వివరాలు సేకరించారు. స్కూటీని ఒంగోలు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

KLM AXIVA FINVEST LTD
కార్పొరేట్ కార్యాలయం : కెఎల్ఎమ్ గ్రాండ్ ఎస్టేట్, ఎడపల్లి బైపాస్ రోడ్డు, ఎడపల్లి, ఎర్నాకులం 682024, ఫోన్ నం.: 7558865300

బంగారు రుణ వేలం నోటీసు

30.04.2025న దిగువ పేర్కొన్న శాఖల క్రింద తనఖా వస్తువులను క్రమబద్ధమైన పద్ధతిలో వేలం వేయాలని కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెవెస్ట్ లిమిటెడ్ నిర్ణయించుకుంది, తిరిగి చెల్లింపు లేదా పునరుద్ధరణకు ఆసక్తిగల వినియోగదారులు వడ్డీతో వేలానికి ముందు సంబంధిత శాఖలలో సంప్రదించగలరు. అయితే, పైన పేర్కొన్న కారణాల వల్ల వేలం విఫలమైతే, ఎలాంటి తదుపరి నోటీసు లేకుండా వేలం నిర్వహించే స్థలానికి వేలం వాయిదా వేయడానికి ఆపరేటర్లకు పూర్తి అధికారం ఉంటుంది. కెఎల్ఎమ్ గ్రాండ్ ఎస్టేట్, ఎడపల్లి బైపాస్ రోడ్డు, ఎడపల్లి, ఎర్నాకులం 682024

అనంతపురం- 2వ వేలం తేదీ మరియు సమయం : 06.05.2025, ఉ.10.00 గం. వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, డో.నం.12-3-987, ప్లాట్ నం.10, గ్రౌండ్ ఫ్లోర్, సంజయ్ టవర్స్, 80 అ.లు. రోడ్డు, విద్యుత్ నగర్, అనంతపురం, పిన్-515001 అనంతపురం-విద్యుత్ నగర్ 202405600100339 202405600100639 202405600100643 202405600100650 202405600100671 202405600100673 202405600100685 202405600100720 202405600100791 202405600100796 202405600100879 202405600100881 202405600100901 202405600100926 202405600100937 202405600100971 అనంతపురం ఆర్‌టిసి బస్టాండ్ మరియు ఆర్ఓ 202406150100516 202406150100533 202406150100538 202406150100588 202406150100682 202406150100710 202406150100715 202406150100720 202406150100768 ధర్మవరం 202405750100713 202405750100878 202405750101107 202405750101185 202405750101351 202405750101361 202405750101362 202405750101413 202405750101501 202405750101596 202405750101647 202405750101807 202405750101852 202405750101888 202405750101903 గుత్తి 202406220100533 202406220100593 202406220100607 202406220100803 202406220100828 202406220100844 202406220100869 202406220100884 202406220100916 202406220100957 202406220100971 202406220100996 202406220101070 202406220101143 కళ్యాణదుర్గం 202405810100854 202405810101032 202405810101162 202405810101163 202405810101194 202405810101446 202405810101455 202405810101594 202405810101988 202405810102020 202405810102045 202405810102051 202405810102064 202405810102085 202405810102093 202405810102118 తాడిపత్రి 202305790100022 202405790100625 202405790100667 202405790100795 202405790100804 202405790100843 202405790100850 202405790100882 202405790100892 202405790100932 202405790101122 202405790101128 202405790101158.

నంద్యాల- 2వ వేలం తేదీ మరియు సమయం : 05.05.2025, ఉ.10.00 గం., వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, డో.నం.25-162-1, ఒకటవ అంతస్తు, అబ్దుల్లా భవనం, సంజీవ నగర్, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-518501. బనగానపల్లి 202406230100029 202406230100828 202406230100845 202406230100846 202406230100873 202406230100927 202406230100933 202406230100956 202406230100979 202406230100992 202406230100999 202406230101001 202406230101004 202406230101012 202406230101013 202406230101014 202406230101048 202406230101108 202406230101138 202406230101142 202406230101166 202406230101180 202406230101190 202406230101191 డోన్ 202405980100503 202405980100512 202405980100577 202405980100580 202405980100588 202405980100665 202405980100668 202405980100671 202405980100713 202405980100724 202405980100726 202405980100769 202405980100775 202405980100802 202405980100803 202405980100845 202405980100895 202405980100900 202405980100916 202405980100928 202405980100938 నంద్యాల 202406140100837 202406140100894.

అన్నమయ్య- 2వ వేలం తేదీ మరియు సమయం : 10.05.2025, ఉ.10.00 గం. వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, డో.నం.14-2-3-2, ఒకటవ అంతస్తు, తారా కాంప్లెక్స్, సిటిఎమ్ రోడ్డు, రెవెన్యూ వార్డు నం.14, మదనపల్లి, అన్నమయ్య-517325. మదనపల్లి 202404970100865 202404970101136 202404970101138 202404970101141 202404970101142 202404970101143 202404970101145 202404970101147 202404970101156 202404970101211 202404970101238 202404970101251 202404970101264 202404970101282 202404970101292 202404970101293 202404970101295 202404970101299 202404970101463 202404970101566 202404970101584 202404970101623.

చిత్తూరు- 2వ వేలం తేదీ మరియు సమయం : 10.05.2025, మ.02.00 గం. వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, డో.నం.17/379, ఒకటవ అంతస్తు శ్రీవల్లి హైట్స్, సుబేదార్ వీధి, చిత్తూరు-517001. చిత్తూరు-తిరుపతి 202404730100544 202404730100614 202404730100624 202404730100627 202404730100628 202404730100629 202404730100630 202404730100634 202404730100636 202404730100639 202404730100641 202404730100644 202404730100648 202404730100657 202404730100658 202404730100663 202404730100673 202404730100675 202404730100679 202404730100683 202404730100687 202404730100690 202404730100698 202404730100699 202404730100700 202404730100706 202404730100708 202404730100713 202404730100716 202404730100722 202404730100723 202404730100724 202404730100731 202404730100740 202404730100745 202404730100749 202404730100762 202404730100766 202404730100781 202404730100783 202404730100793 202404730100809 202404730100839 202404730100841 202404730100846 202404730100849 202404730100857 202404730100858 202404730100867 202404730100869 202404730100872 202404730100894 202404730100901 202404730100902 కలికిరి 202405150100536 202405150100598 202405150100937 202405150100950 202405150100957 202405150100958 202405150100962 202405150100991 202405150100992 202405150100993 202405150100994 202405150101014 202405150101039 202405150101069 202405150101084 202405150101135 202405150101156 202405150101230 202405150101242 202405150101252 202405150101272 202405150101289 202405150101293 202405150101299 202405150101310 202405150101312 202405150101317 202405150101321 202405150101329 202405150101335 202405150101341 కుప్పం - చిత్తూరు 202405180101827 202405180101829 202405180101833 202405180101844 202405180101866 202405180101867 202405180101872 202405180101879 202405180101886 202405180101887 202405180101889 202405180101898 202405180101906 202405180101907 202405180101975 202405180101976 202405180101994 202405180101995 202405180101996 202405180101997 202405180102007 202405180102118 202405180102119 202405180102155 202405180102171 202405180102305 202405180102498 202405180102529 202405180102571 పలమనేరు 202404830100862 202404830100883 202404830101065 202404830101128 పుంగనూరు 202406270100410 202406270100445 202406270100483 202406270100563 202406270100572 202406270100609 202406270100610 202406270100618 202406270100623 202406270100641 202406270100656 202406270100657 202406270100659 202406270100660 202406270100661 202406270100662 202406270100665 202406270100666 202406270100710 202406270100751 202406270100797 202406270100812 202406270100818 202406270100868 202406270100984 202406270100992 202406270101005 రేణిగుంట 202305710100306 202405710100068 202405710100101 202405710100189 202405710100409 202405710100416 202405710100420 202405710100435 202405710100437 202405710100441 202405710100445 202405710100450 202405710100454 202405710100458 202405710100460 202405710100461 202405710100463 202405710100466 202405710100469 202405710100499 202405710100509 202405710100515 202405710100537 202405710100570 తిరుపతి-కరకంబడి రోడ్డు 202404820100180 202404820100228 202404820100289 202404820100330 202404820100359 202404820100367 202404820100371 202404820100379 202404820100382 202404820100386 202404820100387 202404820100388 202404820100389 202404820100390 202404820100391 202404820100394 202404820100396 202404820100402 202404820100403 202404820100404 202404820100407 202404820100417 202404820100435 202404820100440 202404820100444 202404820100483 202404820100518 202404820100519 202404820100521 202404820100522 202404820100526 202404820100529 202404820100546 202404820100549 202404820100569 202404820100616 202404820100625 202404820100628 202404820100629 202404820100632 తిరుపతి - కొర్లగుంట 202404850100204 202404850100315 202404850100386 202404850100395 202404850100397 202404850100409 202404850100431 202404850100432 202404850100434 202404850100435 202404850100449 202404850100457 202404850100458 202404850100469 202404850100471 202404850100472 202404850100477 202404850100478 202404850100481 202404850100485 202404850100531 202404850100570 202404850100576 202404850100577 202404850100579.

తూర్పు గోదావరి- 2వ వేలం తేదీ మరియు సమయం : 03.05.2025, ఉ.10.00 గం. వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, డో.నం.7-7, ఒకటవ అంతస్తు, లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, ప్రత్తిపాడు మెయిన్ రోడ్డు, బస్టాండ్ ఎదురు, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్-533432, ప్రత్తిపాడు 202405900100284 202405900100393 202405900100400 202405900100416 202405900100428 202405900100490 202405900100511 202405900100518 202405900100519 202405900100526 202405900100529 202405900100537 202405900100538 202405900100544 202405900100559 202405900100560 202405900100565 202405900100570 202405900100574 202405900100592 202405900100599 202405900100647 202405900100670 202405900100753 202405900100781 202405900100792 202405900100793 202405900100794 202405900100799.

గుంటూరు - 2వ వేలం తేదీ మరియు సమయం : 12.05.2025, ఉ.10.00 గం. వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, డో.నం.14-2-1,2,3, ఒకటవ అంతస్తు, బాంబే హోసరీస్ అండ్ ఫ్యాషన్ బిల్డింగ్, స్టేడియం వద్ద, జి.టి.రోడ్డు, పోతూరివారి తోట, గుంటూరు-522001, గుంటూరు లాలాపేట 202304110100072 202304110100159 202304110100161 202304110100179 202404110100289 202404110100307 మాచవరం 202404160100411 202404160100427 202404160100556 202404160100638 202404160100649 202404160100660 మంగళగిరి 202404290100422 రేపల్లె 202405050100159 202405050100355 202405050100407 202405050100791 202405050100811 202405050100812 202405050100842 202405050100844 202405050100876 202405050101034 202405050101059 202405050101102 202405050101110.

కృష్ణ- 2వ వేలం తేదీ మరియు సమయం : 13.05.2025, ఉ.10.00 గం. వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, శ్రీ కృష్ణ నిలయం, బ్యాంక్ ఆఫ్ బరోడా పైన, గవర్నర్‌పేట, ఏలూరు రోడ్డు, కృష్ణ-520002, భవానీపురం 202303980100158 202303980100162 202303980100176 202303980100204 202303980100213 202303980100283 గన్నవరం 202406170100685 202406170100751 202406170100762 202406170100767 202406170100770 202406170100771 202406170100823 202406170100844 202406170100937 202406170100964 202406170100976 202406170100979 202406170100982 202406170100987 202406170100988 202406170100991 202406170101009 202406170101010 202406170101014 202406170101022 202406170101055 గవర్నర్‌పేట 202404020100120 202404020100121 202404020100488 202404020100525 కంకిపాడు 202404100100303 202404100100474 202404100100509 202404100100513 202404100100526 202404100100722 202404100100923 202404100101072 202404100101211 202404100101220 202404100101228 202404100101242 202404100101244 202404100101264 202404100101267 202404100101276 202404100101366 202404100101391 202404100101397 202404100101410 202404100101486 202404100101505 202404100101511 202404100101518 202404100101549 202404100101563 202404100101603 202404100101604 202404100101637 202404100101653 202404100101679 202404100101691 202404100101710 202404100101738 202404100101767 202404100101770 202404100101772 202404100101778 202404100101792 202404100101801 202404100101808 202404100101817 202404100101819 మచిలీపట్నం 202404200100693 202404200100694 202404200100719 202404200100732 202404200100820 202404200100828 202404200100849 202404200100857 202404200100877 202404200100953 202404200100975 రాజుపేట 202404880100581 202404880100598 202404880100612 202404880100613 202404880100640 202404880100669 202404880100684 తాడేపల్లిగూడెం 202405970100142 202405970100146 202405970100258 202405970100280 202405970100306 202405970100312 202405970100319 202405970100323 202405970100346 202405970100386 202405970100387 ఉయ్యూరు 202403850100367 202403850100469 202403850100491 202403850100530 202403850100535 202403850100544 202403850100551 202403850100552 202403850100565 202403850100610 202403850100646 202403850100667 202403850100694.

పశ్చిమ గోదావరి- 2వ వేలం తేదీ మరియు సమయం : 07.05.2025, ఉ.10.00 గం. వేలం సెంటర్ : కెఎల్ఎమ్ ఆక్సివ ఫైనెస్ట్ లిమిటెడ్, డో.నం.40-1-4/3, ఒకటవ అంతస్తు, సంగినీడి కాంప్లెక్స్, కారుమూరి వారి వీధి, ఆనంద సాయి స్వీట్ హోమ్ ప్రక్కన, పాలకొల్లు, పశ్చిమ గోదావరి పిన్-534260, పాలకొల్లు 202305890100146 202405890100504 202405890100533.



మీ కోసం

వేసవిలో చెమట, వేడిని తట్టుకోలేక చాలా మంది తమ జుట్టుని పోనీటైల్ లేదా ముడి వేసుకుంటూ ఉంటారు. దీనివల్ల జుట్టు రాలే సమస్య వస్తుంది. కాబట్టి జుట్టును లూజ్‌గా వదిలి ఉంచాలి. అలాగే జడను వదులుగా వేసుకోవాలి.

జీవన సౌరభం

తాము చేసే పొరపాట్ల నుంచే కాదు, ఇతరుల వైఫల్యాల నుంచి కూడా పాఠాలు నేర్చుకోవడం వివేకవంతుల లక్షణం.

తులసివనంలో గంజాయి మొలుస్తోంది!

ఇటీవల తెలంగాణాలోని సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి గ్రామంలో ఒక హత్య జరిగింది. దానికి కారణం కులాంతర వివాహం. అబ్బాయి దళిత కాగా, అమ్మాయి బీసీ. రెండూ బాగా పరిచయం ఉన్న కుటుంబాలే! అమ్మాయి అన్నదమ్ములు, హత్యకు గురైన కుర్రాడు అంతా దోస్తులే. అయినా హత్య ఎందుకు జరిగింది? అమ్మాయి నానమ్మ ఈ కులాంతర వివాహాన్ని వ్యతిరేకించింది. 'ఒక దళితుడు నా మనవరాలిని పెళ్లి చేసుకోవటమా? వాడి రక్తం కళ్ళ చూడాలి' అని ఆమె మనవళ్ళని రెచ్చగొట్టిందట. దాని పర్యవసానం హత్యకు దారి తీసింది. ఆ యువకుల బంగారు భవిష్యత్తు జైలు పాలయింది.

ఏడు దశాబ్దాల క్రితమే ఎన్నో సామాజిక, ఆర్థిక మార్పులు తీసుకొచ్చిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి నడిగడ్డ సూర్యాపేట. అలాంటి గడ్డ మీద ఈ హత్య జరిగింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అశేష త్యాగాలతో సాధించినది భూమిని, భుక్తిని, విముక్తిని మాత్రమే కాదు; గొప్ప సామాజిక సామరస్యాన్ని కూడా.

ఆనాటి రైతాంగ పోరాటం ప్రజలందరినీ ఐక్యంగా ఒక దారిన నడిపించింది. ఆ కాలంలో ఎన్నో కులాంతర, మతాంతర వివాహాలు జరిగాయి. వితంతు పునర్వివాహాలు జరిగాయి. ముఖ్యమైన నాయకులు కులాంతర వివాహాలు, వితంతు పునర్వివాహాలు చేసుకున్నారు. వేలాదిమంది సాధారణ కార్యకర్తలు, సామాన్య ప్రజలు కూడా కులమతాల భేదాలు చూపలేదు. ప్రాంతీయ భేదాలు పట్టించుకోలేదు. మనుషులంతా సమానమే అన్న భావనతో, పరస్పర ఇష్టమే ప్రతిపాదికగా వివాహాలు చేసుకున్నారు.

అప్పటి వారి లక్ష్యం దోపిడీని, దొరల పెత్తనాన్ని, జమీందారుల, జాగీర్దార్ల పెత్తనాన్ని ఎదుర్కోవడమే! 'నీ బాంచన్ ..కాళ్ళు మొక్కుతా ..' అన్న దుష్ట సంప్రదాయాన్ని వేళ్ళతో సహా పెకలించివేయటమే! కాబట్టే, ఆనాడు వాళ్ళకి కులం, మతం అడ్డుగోడలు కాలేదు. అంతా కలిసికట్టుగా ఉద్యమించారు. పోరాడారు. కులమతాల పేరుతో, దుష్ట సంప్రదాయాల పేరుతో స్త్రీలను అణిచిపెట్టే ధోరణులను నాటి ప్రజల స్ఫూర్తి తుంగలో తొక్కింది. భారతదేశ చరిత్రని మలుపు తిప్పిన ఘనత ఆనాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఉన్నది. దురదృష్టవశాత్తు నేడు ఎక్కువ మందికి ఆ ఘనమైన చరిత్ర తెలియదు. ఆ వారసత్వం తెలిస్తే ఈ కుల దురహంకార హత్యలను ఎదుర్కోవటానికి యువత, యావత్ సమాజం పూనుకునేది. నాయనమ్మ చాదస్తాన్ని అదేదో గొప్ప కోరిక లాగ ఆ యువకులు పరిగణించి ఉండేవారు కాదు.

ఎందుకిలా జరుగుతోంది?

సమాజంలో కుల, మత దురాభిమానాలు నానాటికీ తగ్గాల్సింది పోయి, ఎందుకు పెరుగుతున్నాయి? తులసి వనంలో గంజాయి మొక్కలను, విషపు ఆలోచనలను ఎవరు పెంచుతున్నారు? కొన్ని దశాబ్దాలుగా కులమతాల చిచ్చును రాజేసే పెద్ద మనుషులు కొందరు బయల్దేరారు. వారే సమాజాన్ని ఆధిపత్య భావజాలంతో నిలువునా చీలుస్తున్న హిందుత్వవాదులు. ఎవరి మతాన్ని, ఆచార వ్యవహారాలను వారు పాటించటం తరతరాలుగా ఉంది. కానీ, ఈ హిందూత్వవాదులు పనిగట్టుకొని ప్రజలను కులం, మతం పేర్లతో విభజిస్తున్నారు. సాంప్రదాయాల పేరుతో స్త్రీలను అణగదొక్కటం వీరి సిద్ధాంతం. మనుధర్మ శాస్త్రం వీరికి మార్గదర్శకంగా ఉంది.

ఈ హిందూత్వవాదుల గురువు రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్‌ఎస్‌ఎస్)ను స్థాపించిన ఎంఎస్ గోల్వాల్కర్. ఆర్‌ఎస్‌ఎస్ నడిపే పత్రిక 'ఆర్గనైజర్'లో 1961 జనవరి 2వ తేదీ సంచికలో ఆ గోల్వాల్కర్ ఎంత నీచంగా రాశాడో చూడండి. "నంబూద్రి బ్రాహ్మణ కుటుంబంలోని పెద్ద కుమారుడు క్షత్రియ, వైశ్య, శూద్ర స్త్రీలను వివాహమాడాలి. అది మన ముందు తరం వారు నెలకొల్పిన గొప్ప సాంప్రదాయం. ఏ కులానికి చెందిన వివాహిత స్త్రీకైనా తన మొదటి బిడ్డకు నంబూద్రి బ్రాహ్మణుడే తండ్రి కావాలి. ఆ తరువాతే తన భర్తతో కలిసి బిడ్డలను కనాలి. జాతిని ఇలా సంపద్వంతం చేయటానికే నంబూద్రి బ్రాహ్మణులు ఉత్తర భారతదేశం నుంచి వచ్చి దక్షిణ భారతదేశంలో స్థిరపడ్డారు..." ఇదీ, ఆర్‌ఎస్‌ఎస్ గురూజీ అనాగరిక పైత్యం! బ్రాహ్మణ పురుషాధిపత్య భావజాలం.

గోల్వాల్కర్ వాదన ప్రకారం... ఈ దేశంలో రెండు జాతులు ఉన్నాయన్నమాట. ఒకటి ఉచ్ఛమైన జాతి. రెండోది నీచమైన జాతి. ఉచ్ఛమైన జాతి నంబూద్రి బ్రాహ్మణులు అయితే, మిగతా వారంతా నీచమైన జాతి అనుకోవాలా? ఇతర కులాల్లోని స్త్రీల ద్వారా నంబూద్రి బ్రాహ్మణ సంతానాన్ని వృద్ధి చేయడం ద్వారా మానవజాతిని ఉద్ధరిస్తారా? ఇంతకన్నా ఘోరం ఏమిటంటే– వాళ్ళ దృష్టిలో హిందూ స్త్రీల గర్భాలు బిడ్డలు కనే యంత్రాలు తప్ప మరేమీ కాదు. ఆమెకి ఇష్టాయిష్టాలు అక్కర్లేదు. ఆమె వైవాహిక జీవితానికి విలువ లేదు. ఈ దేశంలో కుల వ్యవస్థను పదిలంగా నిలబెట్టడం, దానిపై బ్రాహ్మణ ఆధిపత్యం సాధించడం ... ఇదే ఆర్‌ఎస్‌ఎస్ అసలు ఉద్దేశం.

ఇంకా వారేమంటారంటే– "సమాజంలో కొంతమంది మేధావులు, కొంతమంది ఉత్పత్తిలో నిష్ణాతులు. కొంతమంది సంపద సృష్టించడంలో గొప్పవాళ్లు, కొంతమంది కాయకష్టం చేయడంలో గొప్పవాళ్లు. కాబట్టే మన పూర్వీకులు సమాజాన్ని నాలుగు భాగాలుగా విడగొట్టారు. అదే వర్ణాశ్రమ ధర్మం." ఇదెంత దారుణమో చూడండి. కులవ్యవస్థను పదిలంగా కాపాడ్డమే దీని లక్ష్యం. వీరి చేత శూద్రులుగా చెప్పబడే ఉత్పత్తి కులాల వారంతా ఏ చదువూ విలువా లేకుండా ఆధిపత్యవాదులకు సేవకులుగా ఉండాలనేది వర్ణాశ్రమ ధర్మం. హిందుత్వదాదులు ఆరాధించే మనుస్మృతి నిండా ఇలాంటి దారుణమైన వివక్ష, ఆధిపత్య భావజాలం ఉన్నాయి కాబట్టే– ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ దానిని తగలబెట్టాడు.

భారత రాజ్యాంగం ఈ దేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు ఇచ్చింది. కుల, మత, భాష, ప్రాంతీయ భేదాలు లేకుండా స్త్రీ పురుషులందరినీ సమానంగా గౌరవించింది. కానీ, ఈ ఆర్‌ఎస్‌ఎస్ వారికి భారత రాజ్యాంగం మీద గౌరవం

లేదు. మనుస్మృతి చెప్పిన వర్ణాశ్రమ ధర్మాలను నిలబెట్టడమే వారి విధానం. తద్వారా స్త్రీలని అణిచిపెట్టడం, కులం పేరుతో శ్రామిక కులాల వాళ్ళని అణిచిపెట్టడం... కొనసాగించాలని చూస్తున్నారు. తమ హిందూత్వ ప్రచారం ద్వారా సమాజంలో అనాగరిక భావజాలాన్ని పెంచుతూ, కులమత దురహంకారాలను రెచ్చగొడుతున్నారు. ఈ విష బీజాలే ముసలమ్మను తన మనవళ్లు చేత హత్య చేయించడానికి పురికొల్పింది. ఆ యువకుల భవిష్యత్తును జైలుపాలు చేసింది.

కలసి మెలసి జీవించటం అనే తులసి వనంలో విద్వేషం అనే గంజాయి మొలుస్తోంది. దాని నివారణకు, నిర్మూలనకు పూనుకోవటం అందరి కర్తవ్యం. సమైక్య, సామరస్య వాతావరణాన్ని కాపాడుకోవటానికి అందరూ కృషి చేయాలి.

– ఎస్.పుణ్యవతి
జాతీయ కోశాధికారి, ఐద్వా

తియ్యని పండు

పండును చూడ కనులకు విందు
తిని చూడగా మనసుకు పసందు!
వేసవిలో వచ్చును
రసమును ఇచ్చును
నీరసమును తగ్గించును!
తినిన మజాగా నుండును
తినకపోతే బాధగా ఉండును
తినినంతనే మరొకటి తినాలనిపించును
కొని తినాలంటేనే
అందని ద్రాక్షయై నిలుచును!
అదే అదే మామిడి పండు
మధుర ఫలమై అది ఆరోగ్యానికి
చేయును మేలు
అతిగా తినకుంటే
ఆరోగ్యానికి మేలు!
పండ్లలో రారాజు

ఈ మామిడిపండు
గర్భిణీలు, బాలింతలు
తింటారు ప్రీతిగా
మామిడి పండంటి బిడ్డలంటారు ఆ
రీతిగా!

– ఆళ్ళ నాగేశ్వరరావు,
74166 38823.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ

అర్ష్ యూసూఫ్,
పోలకంపాడు,
గుంటూరుజిల్లా.

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా మే 1 నుంచి 'చిన్నారి' పేజీ 'వేసవి విడిది'గా ముస్తాబవుతుంది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తున్నాం. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు చిన్నారి మెయిల్‌కి/ వాట్సాప్ నెం : 83329 25496కి పంపండి.

– ఎడిటర్

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి.
ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అమ్మాయిలు.. రాణించండి

- **నేడు ఆసిస్–ఎతో భారత్ ఢీ**

పెర్త్ (ఆస్ట్రేలియా) : ఎఫ్‌ఐహెచ్ హాకీ లీగ్ స్వదేశీ అంచె పోటీల్లో మిశ్రమ ఫలితాలు సాధించిన హాకీ ఇండియా మహిళల జట్టు.. కంగారూ గడ్డపై కఠిన సవాల్‌కు సిద్ధమైంది. ఐదు మ్యాచుల సిరీస్‌లో పోటీపడేందుకు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన సలీమ టెటె సేన నేడు ఆస్ట్రేలియా–ఎతో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. శని, ఆదివారాల్లో ఆసీస్–ఎతో తలపడనున్న భారత్.. ఆ తర్వాత కంగారూ సీనియర్ జట్టుతో ఢీకొట్టనుంది. పెర్త్ హాకీ స్టేడియం భారత్, ఆసీస్ సవాల్‌కు వేదిక కానుంది.

ఎఫ్‌ఐహెచ్ ప్రొ లీగ్‌లో మిశ్రమ ఫలితాలు వచ్చినా.. వరల్డ్ నం.1 నెదర్లాండ్స్‌పై షూటౌట్‌లో విజయం సాధించటం భారత మహిళల జట్టులో ఆత్మ విశ్వాసం రెట్టింపు చేసింది. 26 మందితో ఆసీస్ వెళ్లిన సలీమ సేన.. సిరీస్ విజయమే లక్ష్యంగా ఆడనుంది. కెప్టెన్ సలీమ టెటె, వైస్ కెప్టెన్ నవనీత్ కౌర్‌లు జట్టును ముందుండి నడిపించనున్నారు. యంగ్ డ్రాగ్‌ఫ్లికర్ దీపిక, ఉదిత సింగ్‌లపై ప్రధానంగా ఫోకస్ ఉండనుంది. భారత గోల్స్ వేటలో దీపిక, ఉదితలు కీలక పాత్ర పోషించనున్నారు. సీనియర్ గోల్ కీపర్ సవిత కెరీర్ 300వ మ్యాచ్ ఆడనుంది. ప్రత్యర్థిని నిలువరించటంలో సవిత అనుభవం భారత్‌కు ఉపయుక్తం కానుంది. తొలిసారి జాతీయ జట్టులోకి వచ్చిన జ్యోతి సింగ్, సుజాత కుజుర్, అజ్మినా కుజుర్, పూజ యాదవ్, మహిమ టెటెలు ఈ సిరీస్‌లో అరంగ్రేటం చేసే అవకాశాలు ఉన్నాయి.



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68